మనసులో మాట

KANCHARLA నిజమే మా ఇజం.. అదే మా జర్నలిజం.. సంచలన తెలుగు దిన పత్రిక

ఉత్తరాంధ్ర

శ్రీకాకుళం | విజయనగరం | విశాఖపట్నం

గురువారం 21 మే 2026 పేజీలు : 16



- వ్యవసాయేతర వినియోగం, బ్లాక్ మార్కెట్, అక్రమ రవాణాపై ప్రభుత్వం సీరియస్
- రైతులకు అందాల్సిన ఎరువులను పక్కదారి పట్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం
- వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యంపైనా విచారణ
- ప్రత్యేక తనిఖీలు, విజిలెన్స్ నిఘా పెంపుకు ఆదేశాలు
- జిల్లాల వారీగా ఎరువుల స్టాక్‌లపై రోజువారీ మానిటరింగ్
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

రాష్ట్రంలో ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

శ్రీకాకుళం, మే 20 (మనసులో మాట) : రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులను అక్రమంగా పక్కదారి పట్టించడం, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించడం, బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు సరైన సమయంలో నాణ్యమైన ఎరువులు అందకుండా కొరత సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి ఘాటుగా హెచ్చరించారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు తరలించడం, పరిశ్రమలకు మళ్లించడం, అధిక ధరలకు విక్రయించడం వంటి చర్యలకు పాల్పడే డీలర్లు, మధ్యవర్తులు, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎరువుల డీలర్లు, గోదాములు, రవాణా కేంద్రాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని వ్యవసాయ శాఖ కమిషనర్ మంజీర్ జిలానీకి మంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెట్, అనధికార - మిగతా వార్త 2లో

పాఠశాలల రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ

శ్రీకాకుళం, మే 20 (మనసులో మాట): పాఠశాలల రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డ్వామా పిడికి జిల్లా పరిషత్ అధ్యక్షులు పిరియా విజయ తెలిపారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన 1, 2, 4, 7 స్థాయి సంఘాల సమావేశానికి ఆమె బుధవారం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలకు సంబంధించిన భూములు ఆక్రమణలకు గురికాకుండా రక్షణ గోడలు నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. పంచాయతీ రాజ్ శాఖ పనుల పై ఎస్ఈ వీరన్నాయుడు సభ్యులకు వివరించారు.
సరుబుజ్జిలి మండలం కొత్తపేట పంచాయతీలో ఇటీవల వేసిన సిమెంటు రోడ్డు అప్పుడే ఊడిపోతుందని సరుబుజ్జిలి జడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు ఛైర్మన్ దృష్టికి తీసుకురాగా సందర్శించి పరిశీస్తానని ఎస్ఈ వీరన్నాయుడు - మిగతా వార్త 2లో

అనకాపల్లి మార్కెట్ యార్డు లో త్వరలో ప్రారంభం కానున్న రైతు బజార్

- డ్రా పద్ధతి లో రైతులకు స్టాల్స్ కేటాయింపు

- జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసు లో మాట): అనకాపల్లి రింగ్ రోడ్డు లోని డాక్టర్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డులో త్వరలో రైతు బజారు ప్రారంభం కానుంది. ఈ రైతుబజారు లో రైతులకు స్టాల్స్ కేటాయింపుల కోసం డ్రా పద్ధతిలో కేటాయించేందుకు జిల్లా కలెక్టర్ కార్యాలయ విసి హాల్లో బుధవారం సాయంత్రం డ్రా తీయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్ ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 125 దరఖాస్తులు అందగా, వాటిలో 72 మంది రైతులకు పారదర్శకంగా డ్రా పద్ధతి ద్వారా స్టాళ్లను కేటాయించడం జరిగిందన్నారు. రైతులు మరియు వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు రైతు బజార్ త్వరలో ప్రారంభించనున్నట్లు జాయింట్ కలెక్టర్ సౌర్యమాన్ పటేల్ పేర్కొన్నారు.

అనకాపల్లి లో ఘనంగా పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి వేడుకలు

గాంధీనగర్ లో సిరివెన్నెల స్మృతి వనం కు శంకుస్థాపన చేసిన శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

మిగతా 2

మర్యాదపూర్వకంగా..

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కుటుంబ సమేతంగా కలిసిన జడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

పెదబయలు మే 20 మనసులో మాట : ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర కుటుంబ సమేతంగా బుధవారం తాడేపల్లిలో మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి సుభద్ర కుటుంబంతో కొద్దిసేపు గడిపారు. గిరిజన ప్రాంతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం పైన కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉమ్మడి విశాఖ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనా ఈ సందర్భంగా చర్చించారు. తన కుటుంబ సభ్యులతో గడిపేందుకు ఎక్కువ సమయం కేటాయించి తమకెంతో ఆనందాన్ని మిగిల్చారని సుభద్ర సంతోషం వ్యక్తం చేశారు.

నాగావళి నదిలో స్నానానికి వెళ్లి

ఇద్దరు బాలురు గల్లంతు

శ్రీకాకుళంరూరల్ మండలం పెద్దగనగళ్లవానిపేటలో దుర్ఘటన

శ్రీకాకుళం, మే 20,మనసులో మాట: నాగావళి నదీ, సముద్రం కలిసే చోట స్నానానికి వెళ్ళిన శ్రీకాకుళం గుడివీధికి చెందిన ముగ్గురు పదో తరగతి విద్యార్థులు.నదిలో గల్లంతైన సాయితారక్ (15), లీలా కృష్ణ (15), గల్లంతు కాగా మరో యువకుడు మణికంఠ క్షేమం గల్లంతైన వారి కోసం పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, జాలర్ల గాలింపు చర్యలు చేపట్టారు.కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

విద్యాసంస్థల్లో ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలి

- జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ సేధు మాధవన్

విజయనగరం, (మనసులో మాట) మే 20 : జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. దీనికి సంబంధించిన పోస్టర్లను తమ ఛాంబర్లో బుధవారం ఆయన ఆవిష్కరించారు. స్కూళ్లు, కాలేజీలు తెరిచిన వెంటనే ఆధార్ క్యాంపులను ఏర్పాటు చేయడానికి ఆయన అనుమతినిచ్చారు. ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని, విద్యార్థులకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విజయనగరం డివిజన్ పోస్టల్ సూపరింటిండెంట్ కె.శ్రీనివాస్, అసిస్టెంట్ సూపరింటిండెంట్ రమణారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

జలజీవన్ మిషన్ 2.0 పనులకు సిద్ధం కావాలి

జలజీవన్ మిషన్ 2.0 పనుల కార్యాచరణకు సిద్ధం కావాలని జిల్లా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ ఎస్.సేధు మాధవన్ ఆదేశించారు. జెజెఎం 2.0, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, స్వచ్ఛభారత్ మిషన్ తదితర అంశాలపై పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కాంతిలాల్ దండే వివిధ జిల్లాల కలెక్టర్లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమాల అమలు గురించి ప్రభుత్వం నిర్దేశించిన అంశాలను ఆయన వివరించారు. ఈ నెల 22న జిల్లా కలెక్టర్లతో కేంద్ర జలవనరుల శాఖామంత్రి సమీక్షిస్తారని ఆయన తెలిపారు. అనంతరం జిల్లా అధికారులనుద్దేశించి ఇన్‌ఛార్జ్ కలెక్టర్ సేధు మాధవన్ మాట్లాడుతూ, జెజెఎం 2.0 కార్యక్రమాన్ని కేంద్ర ప్రభుత్వం డిసెంబరు 2028 వరకు పొడిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోని ప్రతీ ఇంటికి సురక్షిత త్రాగునీరు అందించేందుకు అవసరమైన సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని ఆదేశించారు. అదేవిధంగా స్వచ్ఛభారత్ మిషన్ కార్యక్రమాన్ని 2027 వరకు పొడిగించడం జరిగిందని చెప్పారు. ఓడిఎఫ్ ప్లస్ కార్యక్రమం క్రింద ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డిని, అవసరమైన చోట సామూహిక మరుగుదొడ్డిన నిర్మించాలని సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపర్చేందుకు అవసరమైన అన్ని రకాల చర్యలను తీసుకోవాలని, సమగ్ర ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణా విధానాన్ని పటిష్టంగా అమలు చేయాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ కవిత, జెడ్‌పి సిఈఓ నాగలక్ష్మి పాల్గొన్నారు.

అనకాపల్లి లో ఘనంగా పద్మశ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి జయంతి వేడుకలు

గాంధీనగర్ లో సిరివెన్నెల స్మృతి వనం కు శంకుస్థాపన చేసిన శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసులో మాట): అనకాపల్లి గాంధీనగర్ లో బుధవారం ప్రముఖ గేయ రచయిత, పద్మశ్రీ సిరి వెన్నెల సీతారామశాస్త్రి 71 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా గాంధీనగరం లోని సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహానికి పూలమాలలు వేసి శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు, అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ తదితరులు ఘననివాళులు అర్పించారు. అనంతరం అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆధ్వర్యం లో శాసనమండలి సభ్యులు కొణిదెల నాగబాబు చేతుల మీదుగా సిరివెన్నెల స్మృతి వనం కు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు నాగబాబు మాట్లాడుతూ సినీ పరిశ్రమలో ఆయనతో మాకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయన్నారు. చిత్ర పరిశ్రమలో తనను అన్నయ్య అని పిలిచే ఏకైక వ్యక్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి అని ఆయన పేరు మీద నిర్మిస్తున్న సిరివెన్నెల స్మృతి వనం శంకుస్థాపన కార్యక్రమానికి రావడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ప్రాంతం నుంచి మరొక సీతారామశాస్త్రి లాంటివారు రావాలన్నారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల మాట్లాడుతూ అనకాపల్లి లో పుట్టిన సీతారామశాస్త్రి ఈ ప్రాంతానికే వన్నెతెచ్చారన్నారు. అలాగే తెలుగుభాషలో ఎన్నో ప్రఖ్యాత అవార్డులు అందుకున్న రచయితని, తెలుగు భాష ఉన్నంతవరకు సిరివెన్నెల సీతారామశాస్త్రి పేరు ఈ ప్రాంతంలో చిరస్థాయిగా నిలిచిపోతుందన్నారు.

ఈ ప్రాంతానికి గౌరవం తెచ్చిన వ్యక్తిగా వచ్చే తరానికి స్ఫూర్తిగా ఈ స్మృతి వనం నిలుస్తుందన్నారు. అనకాపల్లి వాసిగా ఆయనను గౌరవించడం ఆనందం కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు, మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర, అధికసంఖ్యలో కూటమి నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

పాఠశాలల రక్షణ గోడల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి

- మొదటి పేజీ తరువాయి చెప్పారు. ఎస్ఈ ఆర్డబ్ల్యూఎస్ శాఖ ద్వారా చేపడుతున్న పనులను సభ్యులకు వివరించారు. చేతి పంపులు ఆయా మండలాల్లో మరమ్మతులు వస్తున్నాయని వాటిని మరమ్మతులు చేపడుతున్నట్లు చెప్పారు. జలజీవన్ మీషన్ ద్వారా చేపడుతున్న ఇంటింటి కనెక్షన్లు రోడ్డు నుండి దాటించినపుడు రోడ్డు కొట్టి కనెక్షన్ తీసుకువెళ్తారని కొట్టిన రోడ్డుని బాగుచేడం లేదని రణస్థలం మండలం జడ్పీటీసీ సీతారాం చెప్పగా వాటిన్నిటిని పూడ్చివేస్తామని ఎస్ఈ చెప్పారు.

ఎపిఈపిడిసిఎల్ పై చేపడుతున్న పనులపై ఇఇ సభ్యులకు వివరించారు. రణస్థలం మండలంలో యర్రవరంలో సబ్స్టేషన్ లో ఎర్త్ వర్కు లేదని జడ్పీటీసీ సీతారాం చెప్పగా ప్రతిపాదనలు పంపడం జరిగిందని అవి మంజూరు చేసిన తరువాత పనులు చేపడతామని ఎస్ఈ చెప్పారు. కవిటి, సోంపేటల్లో లో ఓల్టేజీ సమస్య ఉందని దానిని సరి చేయాలని అధ్యక్షులు పిరియా విజయ ఎస్ఈని ఆదేశించారు. వంశధార ఎస్ఈ మాట్లాడుతూ నియోజకవర్గానికి రూ.2.50 కోట్లు చొప్పున రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి మంజూరు చేసినట్లు చెప్పారు. ప్రస్తుతం చేపడుతున్న వంశధార పనులను శరవేగంగా చేపడుతున్నట్లు వివరించారు.

ఎపిఎంఐపి ఉప సంచాలకులు శ్రీనివాసరావు శాఖ ద్వారా చేపడుతున్న పనులను సభ్యులకు వివరించారు. ప్రజా రవాణా పై డిఎం అమరసింహుడు వివరించగా బద్రి-టెక్కలి వయా చల్లపేటకు గతంలో బస్సు ఉండేదని దానిని తక్షణమే పునరుద్ధరించాలని నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి సూచించారు. రహదారి కూడా బాగుందన్నారు. ఐటిడిఎ కు సంబంధించిన గిరిజన సంక్షేమ శాఖ ఈఈ రమాదేవి మాట్లాడుతూ 12 గిరిజన మండలాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను అమలు చేస్తున్నట్లు వివరించారు.

ఆర్ అండ్ బి ఈఈ జిల్లాలో చేపడుతున్న రహదారుల పనులు, మరమ్మతులు, వంతెనల నిర్మాణం, తదితర వాటిపై వివరించారు. విద్య శాఖ స్కూల్ భవనాల్లో చాలని స్కూల్స్ లో అదనపు భవనాలు నిర్మాణం వివిధ దశల్లో నిర్మాణంలో ఉన్నట్లు చెప్పారు. ఈ యేడాది కెజీబివి స్కూల్స్ పెద్ద ఎత్తున నిర్మాణం చేపట్టినట్లు ఎపిఓ చెప్పారు. విబిజి రాంజి పథకం చేపట్టనున్న పనులు గూర్చి పిడి లవరాజు వివరించారు. ఉపాధి కూలీలకు మే 3వ తేదీ వరకు వేతనాలు చెల్లించినట్లు వివరించారు. వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా పంచాయతీ అధికారి, తదితర శాఖల ద్వారా చేపడుతున్న పనులు గూర్చి వివరించారు. ఈ సమావేశంలో జడ్పీ సిఈఓ వెంకటరామన్, నరసన్నపేట శాసన సభ్యులు బగ్గ రమణమూర్తి, జడ్పీటీసీలు, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

- మొదటి పేజీ తరువాయి విక్రయాలు, పరిశ్రమలకు, ఇతర అవసరాలకు ఎరువుల మళ్లింపుపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. 2026-27 సంవత్సరంలో మే 4వ తేదీ నుండి ఇప్పటివరకు వ్యవసాయ శాఖ అమలు విభాగం చేపట్టిన కఠిన చర్యలను మంత్రి వెల్లడించారు. నిబంధనలు ఉల్లంఘించిన ఎరువుల డీలర్లకు 182 షోకాజ్ నోటీసులు జారీ చేశారు, 80 ఎరువుల లైసెన్సులను సస్పెండ్ చేశారు, 1 ఎరువుల లైసెన్సును రద్దు చేశారు, సెక్షన్ 6-ఆ కింద 1 కేసు నమోదు చేశారు, రూ.707 లక్షల విలువైన 3372 మెట్రిక్ టన్నుల ఎరువులను నిర్బంధించారు, రూ.5 లక్షల విలువైన 2 మెట్రిక్ టన్నుల ఎరువులను స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, రైతులకు అందకుండా ఇతర ప్రాంతాలకు తరలించడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ఎరువులను పక్కదారి పట్టించినట్లు రుజువైతే సంబంధిత డీలర్ల లైసెన్సులు వెంటనే రద్దు చేసి, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. అంతేకాకుండా, ఈ వ్యవహారాల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించే వ్యవసాయ శాఖ అధికారులపైనా విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఒకే జిల్లాలో సంబంధిత అధికారుల పరిధిలో ఎరువుల అమ్మకాల్లో పునరావృతంగా అవకతవకలు, నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూస్తే బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. అవసరమైతే సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేసే అధికారాన్ని జిల్లా జాయింట్ డైరెక్టర్లకు (జేడీలు) అప్పగించినట్లు స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని పేర్కొన్నారు. రైతులకు సరైన సమయంలో, సరిపడా పరిమాణంలో నాణ్యమైన ఎరువులు అందేలా జిల్లా వారీగా స్టాక్‌లపై రోజువారీ మానిటరింగ్ నిర్వహించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అక్రమ రవాణా, బ్లాక్ మార్కెట్ నియంత్రణ కోసం విజిలెన్స్ విభాగం, ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాల నిఘాను మరింత పెంచుతున్నట్లు తెలిపారు. రైతులను మోసం చేసే వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని, రైతుల ప్రయోజనాల రక్షణే ప్రభుత్వ అత్యున్నత ప్రాధాన్యత అని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉందని పేర్కొన్నారు.

జాతీయ తైక్వాండో పోటీల్లో విజయనగరం ప్రభంజనం

- 16 గోల్డ్ మెడల్స్‌తో ఘన విజయం

విజయనగరం, (మనసులో మాట) మే 20 : తెలంగాణ రాష్ట్రం గద్వాల్ జిల్లా బృందావన్ గార్డెన్స్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఓపెన్ నేషనల్ తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో విజయనగరం జిల్లా క్రీడాకారులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాల పంట పండించారు. మే 15, 16, 17 తేదీలలో మూడు రోజుల పాటు జరిగిన ఈ జాతీయ స్థాయి పోటీలలో జిల్లా జట్టు తమ మేటి నైపుణ్యంతో ఏకంగా 16 బంగారు, 9 వెండి, 1 కాంస్య పతకాలను కైవసం చేసుకుని సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ పోటీల్లో ఎన్. హర్షిణి, టి. నాగ సాయి జతిన్, వై. ముకేష్ విశ్వనాథ్, వి. రోహిణి సత్యలు అసాధారణ ప్రతిభ కనబరిచి తలో రెండు గోల్డ్ మెడల్స్ సాధించారు. అలాగే డి. ప్రియవల్లి, డి. కార్తికేయ, ఎస్. గగన్, ఆర్. పూర్ణ చంద్రు, వై. చరిష్మా, టి. సాంకీర్తన, ఎస్. సత్విక్, డి. ధనీష్‌లు ఒక్కో బంగారు పతకాన్ని సాధించి జిల్లా కీర్తిని జాతీయ స్థాయిలో చాటారు. ఎం. భావ్య శ్రీ, పి. సహస్ర సమ్హిత, డి. ప్రియవల్లి, ఎ. ముకేష్ మనికంఠ, టి. మేఘనా శ్రీ, ఆర్. తేజ శ్రీ, జి. ఫలక్ కుమార్, జి. తరుణ్, డి. ధనేష్‌లు ప్రతిభ చాటి రజత పతకాలను సొంతం చేసుకోగా, కాంస్య (బ్రోంజ్) పతకాన్ని ఎస్. సత్విక్ సాధించారు. జాతీయ స్థాయిలో విజయనగరం పేరును మారుమోగించిన క్రీడాకారులను విజయనగరం జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు గురాన అయ్యలు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ కార్యదర్శి సిహెచ్. వేణుగోపాలరావు ప్రత్యేకంగా అభినందించారు. క్రీడాకారులను ఇంతటి ఉన్నత స్థాయికి తీర్చిదిద్దిన కోచ్‌లు యశస్విని, చైతన్యల కృషిని వారు కొనియాడారు. విజేతలైన క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని అంతర్జాతీయ విజయాలు సాధించి, దేశానికి కీర్తి తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

వడగాల్పులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఉపాధి పనులు వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయాలి

- రాబోయే 5 రోజులు అప్రమత్తంగా ఉండాలి - ఇన్ చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్

శ్రీకాకుళం, మే 20 (మనసులో మాట) : వడగాల్పులు పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఇన్ చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ బుధవారం కోరారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులుతో బుధవారం నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్ లో ఆయన మాట్లాడుతూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ బుధవారం విడుదల ప్రకటన మేరకు 21వ తేదీన గురువారం జిల్లాలో 5 మండలాల్లో (బూర్జ, హిరమండలం, ఎల్ ఎన్ పేట, పాతపట్నం, సారవకోట) తీవ్ర వడగాలులు ,5 మండలాల్లో (ఆముదాలవలస, జి. సిగడాం, జలుమూరు, కొత్తూరు, సరుబుజ్జిలి) వడగాలులు ఉండే అవకాశం ఉందన్నారు. 22వ తేదీన 2 మండలాల్లో (హిరమండలం, పాతపట్నం) వడగాలులు ఉంటాయన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాలో మున్సిపాలిటీలు, పశుసంవర్ధక శాఖ, అంగన్వాడీ కేంద్రాలు, తదితర అధికారులు అప్రమత్తతతో పాటు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. వివిధ శాఖల వారి సొంత ఏర్పాట్లతో పాటు స్వచ్ఛంద సంస్థలతో సమన్వయం చేసుకోవాలన్నారు. మున్సిపల్ కమిషనర్లు మాట్లాడుతూ అవసరమున్నచోట తాగునీరు ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. పశుసంవర్ధక శాఖ జెడి మాట్లాడుతూ ఆర్డబ్ల్యూఎస్ శాఖ సహకారం తో తొట్టెల్లో నీరు ఉండేట్లు చూస్తున్నట్లు చెప్పారు. జిల్లా ప్రజా రవాణా అధికారి మాట్లాడుతూ ఆర్టీసీ బస్ స్టేషన్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధి పనులు వద్ద తాగునీరు అందుబాటుతో పాటు నీడ ఏర్పాటు చేయాలన్నారు. డ్వామా పిడి లవరాజు మాట్లాడుతూ నరేగ ఉపాధి వేతన దారులు ఉదయం 5.30 గంటల నుండి 9.30 గంటల వరకు, సాయంత్రము ఎండ తీవ్రత తగ్గిన తదుపరి పనులు నిర్వహించాలని సిబ్బంది కి ఆదేశించారు. ఉపాధి పనులు జరిగే ప్రదేశంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచుతామన్నారు. తాత్కాలికంగా నీడ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ నేరుగా ఎండలో పనిచేస్తున్న వారు ఉదయం 11 గంటల నుండి 4.30 గంటల మధ్యలో బహిరంగ ప్రదేశాల్లో పనులు నిలుపుదల చేస్తున్నట్లు పర్యవేక్షిస్తున్నామని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, తాగునీరు అందుబాటులో ఉండేట్లు ఆదేశాలు ఇస్తున్నట్లు వివరించారు. ఈ టెలీకాన్ఫరెన్స్ లో వివిధ శాఖల జిల్లా స్థాయి ,మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పార్వతీపురం ఐటీడీఏలో హెల్పర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

- ప్రాజెక్ట్ అధికారి ఆర్.వైశాలి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 20 : పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని పలు అంగన్‌వాడీ కేంద్రాలలో ఖాళీగా ఉన్న హెల్పర్ పోస్టుల భర్తీకి బుధవారం ఐటీడీఏ కార్యాలయంలో ముఖాముఖి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రాజెక్ట్ అధికారి ఆర్. వైశాలి పర్యవేక్షణలో ఈ ప్రక్రియ కొనసాగింది. ఐటీడీఏ పరిధిలో గల 8 మండలాల్లో మొత్తం 175 హెల్పర్ పోస్టుల భర్తీకి గతంలో నోటిఫికేషన్ జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే, ఇందులో మొదటి విడతగా 122 హెల్పర్ పోస్టులకు గాను ఐటీడీఏకు మొత్తం 296 దరఖాస్తులు వచ్చాయి.

పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ

ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న 296 మంది అభ్యర్థులూ హాజరయ్యారు. ఐటీడీఏ అధికారులు అభ్యర్థుల విద్యార్హతలు, సర్టిఫికెట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. సంక్షేమ పథకాలు, స్థానిక పరిస్థితులపై అభ్యర్థుల అవగాహనను ఇంటర్వ్యూలో అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి ఆర్.వైశాలి మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలలో సేవలను మరింత బలోపేతం చేసేందుకు ఈ నియామకాలు చేపడుతున్నామని అన్నారు. అర్హత, ప్రతిభ ఆధారంగా పూర్తిగా పారదర్శకమైన పద్ధతిలో, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ఎంపిక ప్రక్రియను పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడిఎస్ పీడీ డా.టి.కనకదుర్గ, డిప్యూటీ డీఎంహెచ్ఓ , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పారా జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీలకు ప్రియాంకదాస్ ఎంపిక

విజయనగరం (మనసులో మాట) మే 20 : బెంగుళూరు వేదికగా జూన్ 8 నుండి 10 వరకు జరుగబోయే జాతీయ స్థాయి పారా స్విమ్మింగ్ (ఈత) పోటీలకు పార్వతీపురానికి చెందిన పారా స్విమ్మర్ ప్రియాంక దాస్ ఎంపికైందని పారా స్పోర్ట్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు కె. దయానంద్ తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆమెకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ ఈనెల 15న కాకినాడలో జరిగిన 8వ రాష్ట్ర జూనియర్, సబ్ జూనియర్ పారా స్విమ్మింగ్ పోటీలకు జిల్లా నుండి ముగ్గురు క్రీడాకారులు హాజరు కాగా ప్రియాంక దాస్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి గోల్డ్ మెడల్ సాధించడంతో జాతీయ పోటీలకు ఎంపికయ్యిందని తెలిపారు. చినజీయర్ స్వామి ట్రస్ట్ కు చెందిన నేత్ర విద్యాలయంలో చదువుతున్న ప్రియాంక దాస్ వారి ప్రోత్సాహంతో క్రీడల్లోనూ రాణించడం విశేషమని అన్నారు. కృషి, పట్టుదల, నిరంతర సాధనతో ఇప్పటికే అనేక విజయాలు సాధించిన ప్రియాంక దాస్ జాతీయ స్థాయి పోటీల్లోనూ మరోసారి సత్తా చాటి జిల్లా కీర్తి, ప్రతిష్టలు మరింతగా పెంచాలని ఆకాంక్షించారు.

వెంకటేశ్వర వాస్కులర్ ఫౌండేషన్ చే 24న ఉచిత థైరాయిడ్ వైద్య శిబిరం

విశాఖపట్నం..ఏప్రిల్20 (మనసులో మాట).. 24న ప్రపంచ థైరాయిడ్ దినోత్సవం పురస్కరించుకుని వెంకటేశ్వర వాస్కులర్ ఫౌండేషన్ సారథ్యంలో ఉచిత థైరాయిడ్ వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు అపోలో హాస్పిటల్ కన్సల్టెంట్ థైరాయిడ్, బ్రెస్ట్, ఎండోక్రైన్ సర్జన్ డాక్టర్ దినేష్ గోలి ఒక ప్రకటనలో తెలిపారు. విశాఖ మహారాణిపేట జిల్లా పరిషత్ అంకోశ హాలు సమీపంలో పందిమెట్ట జంక్షన్ నోవాటెల్ అప్ రోడ్, జమీందారీ రెస్టారెంట్ వెనుక ఉన్న వెంకటేశ్వర వాస్కులర్ ఫౌండేషన్ ఆస్పత్రిలో ఈనెల 24 శనివారం ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 వరకు ఉచిత థైరాయిడ్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతుందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య సంప్రదింపులు ,ఉచిత టి.ఎస్.హెచ్, బ్లడ్ షుగర్ పరీక్షలు ,ఉచిత థైరాయిడ్ స్క్రీనింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్నవారు, మెడ వాపు, వివరించలేని బరువు మార్పులు, దీర్ఘకాలిక అలసటతో బాధపడేవారు తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. ముందస్తు రిజిస్ట్రేషన్ కోసం 9133685222 ఫోన్ నెంబర్ కు కాల్ చేసి పేరు, వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు మ్యాప్ లొకేషన్: https://maps.app.goo.gl/WCrewTiADU53GCe29 వెబ్‌సైట్: https://vizagendosurgeon.com/ కు సంప్రదించాలన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ దినేష్ గోలికోరారు.

16వ జాతీయ తైక్వాండో లో కాంస్య పథకం

ఎలమంచిలి టౌన్ మే20,మనసులో మాట, 16వ జాతీయ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో ఎలమంచిలి విద్యార్థి కుండల రవికి కాంస్య పథకం దక్కింది. ఈనెల 15 నుంచి 18 వరకున తెలంగాణ రాష్ట్రం జోగులాంబ జిల్లా గద్వాలలో జరిగిన 16వ జాతీయ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్ పోటీల్లో ఎలమంచిలికి చెందిన సత్య స్పోర్ట్స్అకాడమీ సీనియర్ క్రీడాకారుడు కొండల రవి 58 కిలోల సీనియర్ ఫైటింగ్ విభాగంలో కాంస్య పథకం సాధించినట్లు కోచ్ నాగిరెడ్డి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విజేతను సత్య స్పోర్ట్స్ అకాడమీ నిర్వాహకులు, శిక్షణార్థులు ఘనంగా అభినందించారు.

కరణం ధర్మశ్రీ,కోలా గురువులను మర్యాదపూర్వకంగా కలిసిన ఆడారి కాశీబాబు

- కాశి బాబును అభినందిస్తున్న వైసీపీ సీనియర్ నేతలు

మునగపాక, మే 20, మనసులో మాట.. అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన మునగపాక మండలం మునగపాక గ్రామానికి చెందిన ఆడారి కాశీబాబు యలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ,నియోజకవర్గ పరిశీలకులు కోలా గురువులుని మామిడివాడలో మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. పార్టీలో కీలకమైన బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు,ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి, మునగపాక గ్రామశాఖ అధ్యక్షులు మళ్ల రామజోగి, తదితరులు పాల్గొన్నారు.

తిరుమల శ్రీ వారి సన్నిధిలో కర్రిసాయికృష్ణ

మునగపాక, మే 20, మనసులో మాట.. బుధవారం వేకువ జామున తిరుమల తిరుపతి శ్రీవేంకటేశ్వర స్వామివారిని టీడీపీ యువ నాయకులు, శ్రీ ధర్మ ఫౌండేషన్ ఛైర్మన్ కర్రి సాయికృష్ణ భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. స్వామివారి దివ్య ఆశీస్సులు పొందిన అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలనిప్రార్థించారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని సాయికృష్ణ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సాయికృష్ణ మాట్లాడుతూ, శ్రీ వేంకటేశ్వర స్వామివారి కృప ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని కోరుకున్నారు.

ఈ ఖరీఫ్ లో రైతు గట్టెక్కేనా?



పాలకొండ, మే 20,మనసులో మాట : పెరిగిన ఎరువులు , డీజిల్ ధరలు, తోటపల్లి ఎడమ కాలువ ద్వారా సాగునీటి కష్టాలు కూలీల కొరత, కేంద్రం ముష్టి వేసినట్లు ఖరీఫ్ వరి మద్దతు ధర రూ 72, పొదుపుగా వ్యవసాయం చేయాలన్న కేంద్ర ఆదేశాలు గత సంవత్సరం నుంచి డివిజన్ హెడ్ క్వార్టర్‌లో వ్యవసాయ శాఖ రైతులతో ఒక్క సమావేశం ఏర్పాటు చేయకపోవడం భూసార పరీక్షలు చేపట్టకపోవడం వంటి విధానాలతో ఈ ఖరీఫ్ సాగు చేయడం కత్తిమీద సాము వంటిదని అభ్యుదయ రైతు వాటర్ రిసోర్సర్ సీనియర్ సిటిజన్ ఖండాపు ప్రసాదరావు ఆందోళన వ్యక్తం చేశారు. రెండు మాసాల్లో ఎరువులు ధర పెరిగాయి.

20-20013 ఫిబ్రవరిలో 1500 ఉంటే నేడు 2250 పెరిగింది.

14-35-14 ఫిబ్రవరిలో 2,150 ఉంటే నేడు 2350 పెరిగింది.

10-26-26 రకం ఎరుపు ఫిబ్రవరి లొ 1950 ఉంటే నేడు 2250 పెరిగింది.

పొటాష్ ఫిబ్రవరిలో 1850 ఉంటే నేడు 1980 పెరిగింది.

వ్యవసాయం యంత్రాలకు ఉపయోగపడిన డీజిల్ చమురు సంస్థలు నష్టంలో ఉన్నాయని లీటర్‌కు రూపాయి నుంచి 30 రూపాయలు వరకు పెంచాలని తడవుతడవుగా 30 వరకు పెంచుతామని కేంద్రం చెప్పింది. సాగునీటి విషయానికి వస్తే గత పది సంవత్సరాలుగా తోటపల్లి ఎడమ కాలువ ఆధునీకరణకు నోచుకోక పాలకొండ ప్రాంతానికి సాగునీరందక లక్షలాది రూపాయలు పంట నష్ట పోతున్నారు. కనీసం 32కిలో మీటర్లు పరిధిలో గల ఎడమ కాలువకు సంబంధించి 14 డిస్ట్రిబూటరీలు ఉన్నా వాటిని షట్టర్లు లేవు. ఉత్తరాంధ్ర ప్రాజెక్టులకు రూ 2000 కోట్ల కేటాయించారని తెలిసి రైతులు తోటపల్లి ఎడమ కాలువకు షట్టర్లు వేస్తారని ఆశ పడ్డారు. ఆ ఆశ నెరవేరలేదు. కలెక్టర్‌కు ఎన్ని దపాలు విన్నవించినా ఆయన జలవనరుల శాఖకు ఆదేశాలిచ్చినా ఫలితం లేకపోయింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన జలధార, నీటి సంరక్షణ కింద నరసింహచెరువు లోతు చేసి సాగునీరందించాలన్న ఆశయం పాలకొండ మండల అభివృద్ధి అధికారి నీరు కార్చారు. రైతులకు వ్యసాయంపై శాస్త్ర పరిజ్ఞానం అందించడానికి గత 3సంవత్సరాలుగా రైతులకు శిక్షణా కార్యక్రమాలు, వ్యవసాయ పరిజ్ఞానం అందించలేదు. పాలకొండ నియోజకవర్గం కూటమి పాలనలో వ్యవసాయంపై శ్రద్ధ వహించక, ఇరుపార్టీలు ఒకరిపై ఒకరు నిందారోపణలు నామినేడెడ్ పదవులు గూర్చి తగవులాడుకుంటున్నారు. ఉపాధి పనికి అలావాటు పడిన వేతనదారులు వ్యవసాయ పనులు చేయాలంటే ముందుకు రారు. వీరికి అధిక వేతనమివ్వాలి. బాలారిష్టాలు తోఉన్న వ్యవసాయం ఈ ఖరీఫ్ గట్టెక్కుతుందా లేదా అన్నది వేచి చూడాలి.

తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులుకు రైతులు చేసిన పాపం ఏమిటి?

- సాగునీటి ప్రాజెక్ట ప్రాధాన్యత క్రమంలో తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులను చేర్చాలి

- ప్రాజెక్ట్ వద్ద పాడైపోయిన షటర్స్ బాగు చేయటానికి ఇంకా ఎన్నేళ్లు కావాలి?

- తోటపల్లి కాలువల ఆధునీకరణ పనుల సాధన సమితి, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి

పాలకొండ, మే20,మనసులో మాట: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం సోమవారం జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో గతంలో తీసుకున్న 25 ప్రాజెక్ట్ లతో పాటు కొత్తగా మరో 11 ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో తీసుకొని 2028 డిసెంబర్ నాటికి గుర్తించిన 36 ప్రాజెక్టు పనులు పూర్తి చేయుటకు కావలసిన నిధులను సమకూర్చి వేగవంతం చేయడానికి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆయా ప్రాజెక్టు పరిధిలో ఉన్న రైతన్నకి ఎంతో మేలు జరుగుతుంది.అయితే మా బ్రిటిష్ కాలం నాటి తోటపల్లి పాత కాలువలు ఆధునీకరణ పనుల పరిధిలో గల రైతులు చేసిన పాపం ఏమిటని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రభుత్వాన్ని నిలదీసారు.

2018లో,2024 ఎన్నికల సభలో జనసేన పార్టీ అధినాయకులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాలకొండ సందర్శన సందర్భంగా భారీ బహిరంగ సభలో హామీ ఇచ్చి ఉన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఈ అంశాన్ని హామీ ఇచ్చి ఉన్నారు. మరి వారి హామీలు అమలు చేయించటం లో స్థానిక శాసనసభ్యులు బాధ్యత తీసుకోవాల్సిన అవసరం ఉంది.

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేయటానికి వేసుకున్న కాల పట్టిక 2028 డిసెంబరు అంటే 2029 లో జరిగే ఎన్నికల ముందు మరి పాలకొండ ప్రాంతానికి సంబంధించిన తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులు జరగవు అని స్పష్టంగా క్యాలెండర్ తెలియజేస్తున్నది. ప్రభుత్వ నిర్ణయంతో వంగర (రాజాం నియోజకవర్గం) మండలం,కురుపాం నియోజకవర్గ పరిధిలో గల గరుగుబిల్లి,జిఎం వలస, పాలకొండ నియోజకవర్గ పరిధిలో గల వీరఘట్టం, పాలకొండ,ఆమదాలవలస నియోజకవర్గ పరిధిలోగల బూర్జ మండలం లో గల ఓపెన్ హెడ్ ఛానల్, ఓనిగడ్డ ఆయకట్టు రైతాంగం తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

తోటపల్లి ప్రాజెక్టు వద్ద పాత కుడి ఎడమ కాలవల పరిధిలో గల పాడైపోయిన షట్టర్స్ ను బాగు చేయాలని గత ఆగస్టు నెలలో పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద,పార్వతీపురం కలెక్ట్ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లలో కలెక్టర్ సమక్షంలో జరిగిన చర్చల సందర్భంగా ఏఈ రమణ వారం పది రోజుల్లో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి ఖరీఫ్ సీజన్ కు ఆటంకం లేకుండా షర్ట ర్లు బాగుచేస్తామని మాట ఇచ్చినప్పటికీ నేటికీ వాటి గురించి అతీ గతి లేదు ఆయన ఒక మాంత్రికుడు లాగా కళ్ళ కట్టినట్టుగా చెప్పగలిగారు కానీ నేటికీ అవి బాగు చేయకపోవడంతో సకాలంలో తగినంత నీరు కాలువలో విడుదల కాక పంట నష్టపోతున్నాము. అత్యవసర పరిస్థితుల్లో నీటిని నియంత్రణకు కూడా సాధ్యం కావడం లేదు. కావున తక్షణమే వాటిని బాగు చేయాలని కోరుచున్నాము.

వ్యవసాయ సాగుకు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి కాలువ ద్వారా సాగునీరు అందక పంట చివరి కాలంలో ఆకాశం వైపు ఎదురు చూసి వరుణుడు కరుణిస్తే పంటలు పండుతున్నాయి లేకపోతే పంట ఎండి నష్టపోవాల్సి వస్తుంది . ఇలాంటి నేపథ్యంలో ప్రాధాన్యత క్రమ ప్రాజెక్టులలో తోటపల్లి కాలువ ఆధునీకరణ పనులను చేర్చుకపోవడం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల రైతాంగం నిరాశ చెందుతుంది. తక్షణమే దీనిపై కూటమి ప్రభుత్వం పునర్ ఆలోచనచేసి ప్రాధన్యతాక్రమ ప్రాజెక్టులలో తోటపల్లి పాత కాలువాలను ఆధునీకరణ పనులను చేర్చడానికి స్థానిక శాసన సభ్యులు చొరవ చూపాలని తోటపల్లి కాలువల ఆధునీకరణ పనులు సాధన సమితి మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం విజ్ఞప్తి చేస్తున్నది.

లేకుంటే గతం వలె రాజకీయాలకు అతీతంగా ఉద్యమం చేయక తప్పదని సంఘం కార్యదర్శి బుడితి అప్పలనాయుడు హెచ్చ రించారు .విలేకరుల సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వావిలపల్లి రమణ, సాధన సమితి నాయకులు యందవ సూరపునాయుడు, కిమిడి రామ్మూర్తి నాయుడు తదితరులు ఉన్నారు.

జూనియర్ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా

ఉపాధికూలీలుకు మజ్జిగ పంపిణీ

ఎస్. రాయవరం, మే 20,(మనసులో మాట): ఎస్. రాయవరం మండలం రేవుపోలవరం గ్రామంలో బుధవారం జూనియర్ ఎన్టీఆర్ జయంతి సందర్భంగా స్థానిక ఎన్టీఆర్ యూత్ అధ్వర్యంలో ఉపాధి వేతనదారులుకు ఉచితంగా మజ్జిగ పంపిణీ చేసారు. సుమారు 15 వందల మందికి మజ్జిగ పంపిణీ చేసారు. ఈకార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు ఎరిపల్లి జగదీష్, బొందుఆనంద్, గనగళ్ళ నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు. జూనియర్ ఎన్టీఆర్ సినిమాలన్నీ బ్లాక్ బ్లస్టర్ కావలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఇదిలా ఉండగా మండలులోని పెట్టుగోళ్ళపల్లి గ్రామంలో ఉపాధి వేతనదార్లుకు హోంమంత్రి సూచనమేరకు స్థానిక కూటమినేతలు మజ్జిగ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయుకులు అల్లునర్సింహామూర్తి, అల్లుకాసులు, కనకారావు, రామారావు, భాస్కర్ అల్లు మెహన్, నాగేశ్వరావుతదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్య విముక్తి కేంద్రంలో వివిధ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

- ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పద్మజ

విజయనగరం, మే 20 (మనసులో మాట) : విజయనగరం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి నందు నిర్వహిస్తున్న మాదక ద్రవ్య విముక్తి కేంద్రంలో ఒప్పంద ప్రాతిపదికన వివిధ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులు డాక్టర్ పద్మజ తెలిపారు. ఈ నియామకాలలో భాగంగా వైద్యుడు (పూర్తి సమయం) 1, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ కమ్ వొకేషనల్ కౌన్సిలర్ 1, కౌన్సిలర్ / సోషల్ వర్కర్ / సైకాలజిస్ట్ 1, పీర్ ఎడ్యుకేటర్ 1, వార్డ్ బాయ్ 1, యోగా థెరపిస్ట్ / నృత్య / సంగీత / కళా ఉపాధ్యాయుడు 1, చౌకీదార్ 2, హౌస్ కీపింగ్ సిబ్బంది 1 పోస్టులను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను తేదీ 30.05.2026 సాయంత్రం 5.00 గంటలలోపు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్యాలయంలో నేరుగా సమర్పించవలసిందిగా సూచించారు. దరఖాస్తు నమూనా, పూర్తి నోటిఫికేషన్ వివరాల కొరకు.. vizianagaram.ap.gov.in` ను సందర్శించవచ్చని తెలిపారు.

పిల్లలకు యోగా పై శిక్షణ

పాలకొండ, మే20: స్థానిక శాఖా గ్రంధాలయం లో వేసవి శిక్షణ శిబిరంలో 23 వ రోజు పిల్లలకు యోగా గురువు కె.జనార్ధన రావు యోగా పిల్లల తో చేయించారు.విద్యార్థులచే బోర్లాపడే ఆసనాలు ఐన నిరలంభాసనం , సర్పాసనం , భుజంగాసనం, వ్యాఘ్రసనం, చతురంగ దండాసనం, ఉష్ట్ర సనం, మొదలైన ఆసనాలు రోజూ సాధన చేస్తే మెడ నొప్పుల, భుజం నొప్పులు, వెన్నెముక నొప్పులు తగ్గి శారీరకంగా ఆరోగ్యంగా ఉంటామని, జ్ఞాపకశక్తి, ఏకాగ్రత సమకూరుతుందని పిల్లలో ఎదుగుదల స్థాయి పెరుగుతుంది అని యోగా గురువు కె.జనార్ధన రావు చెప్పారు.ఈ కార్యక్రమం లో డ్రాయింగ్ టీచర్ జి.మురళి, స్థానిక గ్రంధాల అధికారి గణేష్ బాబు పాల్గొన్నారు.

సామాన్య మానవుడు జీవించేది ఎలా..?



వరుస పెట్రోల్, డీజిల్ వాతలు

- నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి
- ధరలు అధికం..... ఆదాయం మితం
- సామాన్యునిపై పెనుబారం భరించక తప్పదా ?
- పెట్రోల్, డీజల్ పై సుంకం తగ్గిస్తే... కొంత ఊరట
- ఈ అనిశ్చిత స్థితిలో..... పొదుపు మంత్రం ఒక్కటే మార్గం...
- విందులు వినోదాల కు దూరంగా ఉండండి

మల్కాపురం, మే 20 (మనసులో మాట).. పశ్చిమ ఆశయాలో యుద్ధ పరిస్థితి నెలకొన్నవేళ ముడి చమురు కు రెక్కలు వచ్చాయి. భారతదేశంలో చమురు నిల్వల పరిస్థితి రోజురోజుకు మరింత క్షీణించడంతో గల్ఫ్ దేశాల నుంచి 72% దిగుమతులు

చేసుకోవడంతో ముడి చమురు కొరత మరింత అధికమవడంతో పాటు ధరలు కూడా ఆకాశాన్ని అంటడంతో భారతదేశంలో సామాన్య మానవుడి జీవన విధానం అస్తవ్యస్తంగా మారిందని చెప్పవచ్చు, ఇప్పటికే భారత దేశంలో చమురు నిల్వలు తగ్గు ముఖం పట్టడంతో గల్ఫ్ దేశాల నుంచి అధిక ధరకు దిగుమతులు చేసుకొని, భారతదేశంలో గత కొద్ది రోజులు క్రితం వరకు పెట్రోల్ డీజిల్ ధరలు పెరగకపోయినా, ప్రభుత్వం గత మూడు రోజుల క్రితం మూడు రూపాయలు, పెంచగా తాజాగా మంగళవారం నుంచి లీటరుకు మరోసారి 90 పైసలు పెంచడంతో వినియోగదారుల్లో మరింత నిరుత్సాహం కలిగిస్తుంది.

నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి....

వరుస పెట్రోల్, డీజిల్ ,వాతలతో ఒకవైపు వాహనదారులతో పాటు రవాణా రంగం పై పడటంతో నిత్యవసర వస్తువులు సరఫరాకు రవాణా రంగమే ముఖ్యం కావడంతో, వాహన యాజమాన్యులు రవాణా ధరలను మరింత అధికం చేయడంతో ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది. ఈ ధరల బాదుడు తో సామాన్య మానవుడు విలవిలాడిపోవడం తప్ప చేసేది లేక కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై గుర్రుగా ఉన్నారు .

ఎక్సైజ్ పన్నుల భారాన్ని తగ్గించాలి....

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దేశ ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం అంటూ ఊక దంపుడు ప్రసంగాలు చేస్తూ అభివృద్ధి సంక్షేమం కొలమానంగా చూస్తున్నామంటూ గొప్పలు చెప్పడమే తప్ప ప్రజల సమస్యలు వీరికి పట్టవా అని పలువురు ప్రజా సంఘ నాయకులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పశ్చిమ ఆసియాలో యుద్ధ నెలకొన్నవేళ ఇంధనం కొరత రావడం సహజమే కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చమురుపై వసూలు చేస్తున్న సుంకాలను తగ్గించినట్లయితే ప్రజలకు కొంత మేలు చేకూరుతుంది. కొంత ఉపశమనం కలుగుతుందని పలువురు ప్రజా సంఘ నాయకులు కోరుతున్నారు.

భరించక తప్పదా..... అంటే తప్పదు...

ఈ ఆర్థిక భారం భరించక తప్పదు ఎందుకంటే ఈ అనిశ్చిత స్థితిలో భారతదేశంలో జరుగుతున్న పెట్రోల్ డీజిల్ దిగుమతుల లో ఏర్పడుతున్న కొరత, వాస్తవాలను గ్రహించి ప్రజల్లో మార్పు వచ్చి గొప్పలకు పోకుండా పొదుపు మంత్రాన్ని పాటించి, అనవసరపు ఖర్చులు తగ్గించుకొని, వివాహాల విందులు, వినోదాలు, విహారయాత్ర లు, తగ్గించుకుని, వ్యవహరించినట్లయితే ఈ తీవ్ర చమురు సంక్షోభం నుంచి బయటపడతాం. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు.

అగనంపూడి ఏరియా ఆసుపత్రి ఆవరణలో గ్రీనరీ పనులను సందర్శించిన సూపర్డెంట్ డాక్టర్ పి గోపికృష్ణ

గాజువాక(మనసులోమాట)మే 20.. అగనంపూడి ఏరియా ఆసుపత్రిలో ఆవరణలో బ్యూటీఫికేషన్ పనులను సందర్శించిన సూపర్డెంట్ మరియు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ స్థానిక కూటమి నాయకులు డాక్టర్ పి గోపికృష్ణ మాట్లాడుతూ 100 పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభం కాబోతున్న సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో రోగులకు ఆహ్లాదకరంగా ఈ ప్రాంతపు ఉండేటట్లు బ్యూటిగ్నేషన్ చేస్తే బాగుంటుందని ఆసుపత్రి కమిటీ చైర్మన్ పల్లా శ్రీనివాసరావు దృష్టికి తీసుకుని వెళ్ళగా వెంటనే ఆయన సానుకూలంగా స్పందించి జీవీఎంసీ వారికి తెలియజేయగా వారి ప్రోత్సాహంతో ఆస్పత్రి చుట్టూ పచ్చని మొక్కలతో బ్యూటిఫుకేషన్ పనులు ప్రారంభించడం జరిగిందని

అన్నారు.

85 వార్డు టిడిపి అధ్యక్షులు కర్రీ దశంద్ర మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి తలమానుకువైన విశాఖపట్నం జిల్లాలో కేజీహెచ్ తర్వాత అగనంపూడి ఏరియా ఆసుపత్రి కార్పొరేటు ఆసుపత్రికి దీటుగా రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు ఆస్పత్రికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంలో కృషి చేస్తున్నారని ఆసుపత్రి ఆవరణ బ్యూటీ బ్యూటిఫుల్ కేషన్ పనులు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ గజ్జల రమణమ్మ నూకరాజు స్వచ్ఛందంగా పనిచేస్తున్నందుకు అభినందించారు. ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ దాసరి త్రినాథ సభ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆస్పత్రి అడ్మినిస్ట్రేషన్ అధికారి డి రవిరాజ్,ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్స్ డొక్కా రమేష్, కోసూరి తాతారావు, గజ్జల రమణమ్మ, నూకరాజు,ఏ డి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, 85 వార్డు టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అప్పలరాజు కూటమి నాయకులు పాల్గొన్నారు.

బత్తులను కలిసిన బుదిరెడ్లపాలెం పాలకేంద్రం కార్యవర్గం

బుచ్చియ్యపేట, మే 20 (మనసు లో మాట): మండలంలోని కొమ్మళ్లపూడి గ్రామపంచాయతీ శివారు బుదిరెడ్లపాలెం గ్రామానికి నూతన పాలకేంద్రం మంజూరయ్యింది. ఇంతవరకు కొమ్మళ్లపూడి పాలకేంద్రంలో కలసి ఉన్న బుదిరెడ్లపాలెం పాడి రైతుల కోరిక మేరకు విశాఖ డెయిరీ యాజమాన్యం బుదిరెడ్లపాలెంలో నూతన పాలకేంద్రం ఏర్పాటు చేసింది. ఈ నూతన పాలసంఘానికి అధ్యక్షులుగా పల్లా అప్పారావు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పాలసంఘం అధ్యక్షులు పల్లా అప్పారావు, బుదిరెడ్లపాలెం గ్రామ కూటమి నాయకులు గొన్నా నాయుడు, గొన్నా రాజశేఖర్ తదితరులతో కలిసి బుధవారం వడ్డాది తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, అనకాపల్లి పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్యబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. బుదిరెడ్లపాలెంలో నూతనంగా ఏర్పాటైన పాలసంఘానికి అధ్యక్షులుగా ఎన్నికైన పల్లా అప్పారావును, ఇతర పాలక వర్గాన్ని ఈ సందర్భంగా బత్తుల తాతయ్యబాబు అభినందించారు.

జిల్లాలో ముమ్మరంగా సాగుతున్న జనాభా గణన

- కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ విడుదల
- కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 20: జిల్లాలో జనాభా గణన2027 కార్యక్రమంలో భాగంగా మే 1వ తేదీ నుండి ప్రారంభమైన గృహ గణన ప్రక్రియ అత్యంత వేగంగా, ముమ్మరంగా సాగుతోంది. జిల్లా యంత్రాంగం అందించిన తాజా సమాచారం ప్రకారం అత్యధిక శాతం గృహాల, జనాభా నమోదు ప్రక్రియ ఇప్పటికే విజయవంతంగా పూర్తయిందని ప్రిన్సిపాల్ సెన్సెస్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ డా ఎన్. ప్రభాకర రెడ్డి వెల్లడించారు.

గణాంకాల వివరాలు.

జిల్లా వ్యాప్తంగా మొత్తం 2,136 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లు ఉండగా, ఇప్పటివరకు 1,834 బ్లాక్‌లలో గృహ గణన పూర్తిగా ముగిసింది. మిగిలిన బ్లాక్‌లలో కూడా ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

జిల్లాలోని మొత్తం 3,45,608 గృహాలకు గాను, ఇప్పటివరకు 3,31,846 ఇళ్లలో గణన పూర్తయింది. మొత్తం 10,38,857 జనాభాను కవర్ చేయాల్సి ఉండగా ఇప్పటివరకు 9,08,227 మంది ప్రజల వివరాలను ఎన్యూమరేటర్లు విజయవంతంగా నమోదు చేశారన్నారు.

ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి

ఈ గృహ గణన ప్రక్రియలో ఏ ఒక్కరూ విస్మరించబడకూడదనే ఉద్దేశ్యంతో జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. తమ ప్రాంతంలో ఇంకా గృహ గణన జరగలేదని భావించినా, లేదా ఎన్యూమరేటర్లు తమ ఇంటికి వచ్చి వివరాలు సేకరించలేదని ప్రజలు గుర్తిస్తే వెంటనే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

అలాగే కంట్రోల్ రూమ్ కాంటాక్ట్ నెంబర్: 08963796085

అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ నెంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించడం ద్వారా, తమ వివరాలు జనాభా గణనలో నమోదయ్యేలా చూసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

ప్రింటెడ్ బ్యాడ్జ్ లతో విధులకు హాజరైన ఎన్.ఎం.యూ కార్మికులు

పాలకొండ,మే20,మనసులో మాట: ఎపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ పాలకొండ డిపో ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ లో విధులు నిర్వహిస్తున్న కార్మికులు ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడులు, ప్రమాదకర పరిస్థితులు అనేక అన్యాయాలను ఎదుర్కొంటున్నారని పాలకొండ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ డిపో కార్యదర్శి వావిలపల్లి రాజేష్ ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సమస్యలను ప్రజలకు, ప్రభుత్వానికి స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం అత్యంత కీలకంగా మారింది. ప్రస్తుతం డిపోలలో నడుస్తున్న అనేక బస్సులు పాతబడిపోయి, సరైన మెయింటెనెన్స్ లేక ప్రమాదకర స్థితిలో రోడ్లపై తిరుగుతున్నాయి. బ్రేకులు, టైర్లు, స్టీరింగ్ వంటి కీలక భాగాలలో లోపాలు ఉన్నప్పటికీ డ్రైవర్లు ప్రాణాలను పణంగా పెట్టి విధులు నిర్వహిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మొత్తం బాధ్యతను డ్రైవర్లపై మోపడం అన్యాయమని మేము భావిస్తున్నాము. అలాగే "స్త్రీ శక్తి" పథకం అమలుతో బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అమాంతం పెరిగింది. కానీ అందుకు అనుగుణంగా అదనపు బస్సులు, సిబ్బంది ఏర్పాటు చేయకపోవడంతో తీవ్ర ఓవర్‌లోడ్ పరిస్థితులు నెలకొన్నాయి. ఫలితంగా ప్రయాణికుల మధ్య ఘర్షణలు, తోపులాటలు జరుగుతూ డ్రైవర్లు, కండక్టర్లు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇక డ్రైవర్లపై (మైలేజ్) ఒత్తిడి అమానుష స్థాయికి చేరుకుంది. రోడ్ల పరిస్థితి, ట్రాఫిక్, వాహన స్థితి వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా కేవలం మైలేజ్ పేరుతో ఒత్తిడి తేవడం వల్ల డ్రైవర్లు తీవ్ర మానసిక ఆందోళనకు గురవుతున్నారు. ఇది రోడ్డు భద్రతకు కూడా ప్రమాదకరంగా మారుతోంది.

ఇతర ముఖ్య సమస్యలు:

పెండింగ్ డి.ఏలు మరియు పీఆర్సీ సమస్యలు పరిష్కారం కాకపోవడం రిటైర్డ్ ఉద్యోగుల బకాయిల చెల్లింపులో ఆలస్యం ఈ.హెచ్.ఎస్ వైద్య సదుపాయాల సక్రమ అమలు లేకపోవడం డిపోలలో తగిన మెయింటెనెన్స్ సదుపాయాల కొరత కార్మికులపై పెరుగుతున్న పని భారం ఈ పరిస్థితుల్లో ఆర్టీసీ కార్మికులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ప్రజలకు సురక్షితమైన రవాణా అందించాలంటే ముందుగా కార్మికులకు భద్రత, గౌరవప్రదమైన పని వాతావరణం మరియు సరైన సదుపాయాలు కల్పించాల్సిన అవసరం ఉంది.ఇందుకు నిరసన గా కార్మికులు డిపో ఎ దుట నిరసన తెలిపి, బ్యాడ్జ్ లతో విధులకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జోనల్ నెంబర్ ఎం. వైకుంఠం. జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఎల్. రావు. అధ్యక్షుడు యస్. టి. రావు. చైర్మన్ మజ్జి సుబ్బారావు. డిప్యూటీ కార్యదర్శి డీ.జి. రావు, బి. వి. రమణ . డి.ఆర్. రావు గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎల్ కోట క్యాంప్ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

శృంగవరపుకోట :ఎల్ కోట, మే 20: (మనసులో మాట).. అనారోగ్యంతో బాధపడుతూ, వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి కొండంత అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి పేర్కొన్నారు. ఎల్ కోట మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆమె లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నియోజకవర్గంలోని ప్రతి పేదవాడికి అత్యుత్తమ వైద్యం అందాలన్నదే ప్రభుత్వ ఆశయమని, ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదల ప్రాణాలను కాపాడుతూ లబ్ధిదారుల గుండెల్లో ధైర్యాన్ని నింపుతోందని ఆమె కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మొత్తం 9 మంది లబ్ధిదారులకు రూ. 6,62,750 విలువైన ఆర్థిక సహాయ చెక్కులను ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అందజేశారు. లబ్ధిదారుల వివరాల్లోకి వెళ్తే.. గంతకూర చెల్లాయమ్మకు రూ. 92 వేలు, చలపురెడ్డి పైడితల్లమ్మకు రూ. 1.68 లక్షలు, నాగులాపల్లి సురేశ్ కు రూ. 1.54 లక్షలు, మరియు జమ్ము అప్పలనారాయణకు రూ. 96 వేల చొప్పున సహాయక చెక్కులను పంపిణీ చేశారు. నియోజకవర్గ ప్రజల ఆరోగ్య భద్రతకు, సంక్షేమానికి తాము ఎల్లప్పుడూ మొదటి ప్రాధాన్యత ఇస్తామని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి గారికి, చొరవ తీసుకున్న ఎమ్మెల్యే గారికి లబ్ధిదారులు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ల బాలాజీ అప్పలరామ్ ప్రసాద్, దాసరి కార్పొరేషన్ చైర్మన్ పొట్నూరు వెంకట రత్నాజీ, ఏ ఏం సి చైర్మన్ చొక్కాకుల మల్లు నాయుడు, ఎల్ కోట మండల పార్టీ అధ్యక్షుడు కరెడ్ల ఈశ్వరరావు, పి ఏ సి ఎస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షుడు కోళ్ల వెంకట రమణ, క్లస్టర్ ఇంచార్జ్ రెడ్డి వెంకన్న, ఎల్ కోట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గండి శ్రీరామ మూర్తి, పార్లమెంట్ కార్యనిర్వహణ కార్యదర్శి నక్కరాజు చిన్నరాము, ఎంపీటీసీ రాయవరపు చంద్ర శేఖర్, మాజీ ఎంపీటీసీ పిన్నింటి రమేష్ నాయుడు, మాజీ సర్పంచ్ కోళ్ల భూపాల్ నాయుడు, మాజీ సర్పంచ్ దూది సత్యనారాయణ, జై ఏ చానెల్ వైస్ చైర్మన్ లగుడు ఎర్రినాయుడు, క్లస్టర్ ఇంచార్జి కోట్యాడ ఈశ్వరరావు స్థానిక కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 20: జిల్లాలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే 21 నుంచి ప్రారంభం కానున్నాయి. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శి ఆదేశాల మేరకు జూన్ 2 వరకు ఉదయం, మధ్యాహ్నం సెషన్లలో పరీక్షలు నిర్వహించనున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4,733 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. వీరిలో ఫస్ట్ ఇయర్ జనరల్ విద్యార్థులు 2,578 మంది, సెకండ్ ఇయర్ జనరల్ విద్యార్థులు 1,340 మంది, ఒకేషనల్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 392 మంది, ఒకేషనల్ సెకండ్ ఇయర్ విద్యార్థులు 423 మంది ఉన్నారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లాలో 16 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాలు, లైవ్ స్ట్రీమింగ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లా పరీక్షల కమిటీ కన్వీనర్‌గా డీఐఈఓ వై. నాగేశ్వరరావు వ్యవహరిస్తుండగా, సభ్యులుగా చినమేరంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. రమణ, పాలకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర విభాగం ప్రిన్సిపాల్ వి. హరగోపాల్, పార్వతీపురం ప్రభుత్వ జూనియర్ కళాశాల బోటనీ లెక్చరర్ ఏ. రాజు విధులు నిర్వహించనున్నారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు పోలీస్, రెవెన్యూ, విద్యాశాఖ, పోస్టల్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎన్. ప్రభాకర్ రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

పరీక్షల నిర్వహణలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టనున్నట్లు అధికారులు వెల్లడించారు.

కొడుకు తండ్రి ని హతమార్చిన ఘటన

పెదబయలు మే 20 మనసులో మాట : కొడుకు తండ్రిని ఓ కుమారుడు అతికిరా తకంగా కర్రతో తలపై కొట్టి హతమార్చిన ఘోర ఘటన మండలంలోని సీకరి పంచాయతీ వెల్ల పాలెం గ్రామంలో జరిగింది. బంధువులు, పోలీ సులు తెలిపిన వివరాల ప్రకారం వివరాలిలా ఉన్నాయి. వెల్లపాలెం గ్రామానికి చెందిన లకే. సిం హాచలం (55) ఈ నెల 18వ తేదీ సోమవారం రాత్రి 11.30 గంటల సమయంలో తన ఇంటి ముం గిట కూర్చుని ఉన్నాడు. ఆ సమయంలో అక్కడికి వచ్చిన అతని కుమారుడు లకే. రమేష్... నీకు నెల నెలా వస్తున్న వృద్ధాప్య పింఛను డబ్బులు నాకు ఎందుకు ఇవ్వడం లేదు?.. అంటూ తండ్రితో గొడవకు దిగాడు. ఇద్దరి మధ్య మాట మాట పెర గడంతో, రమేష్ ఒక్కసారిగా ఆగ్రహంతో పక్కనే ఉన్న కర్రను తీసుకుని తండ్రి తలపై బలంగా కొట్టాడు. దీంతో చెవి, ముక్కుల నుంచి తీవ్ర రక్త స్రావమై సింహాచలం అక్కడికక్కడే మృతి చెం దాడు. గత కొంతకాలంగా తండ్రీకొడుకులు ఇద్దరూ మద్యం సేవించి తరచూ గొడవ పడుతుం డేవారని, సోమవారం రాత్రి కూడా అలాగే గొడవపడి తండ్రిని కొట్టి చంపాడని పోలీసులు తెలి పారు. మృతుడికి రమేష్ ఒక్కడే కుమారుడు. గతంలో భార్యను కూడా హత్య చేసిన రమేష్ నిందితుడు లకే రమేష్ నేరచరిత్ర ఉంది. గతంలో 2018 సంవత్సరంలో గర్భవతిగా ఉన్న తన భార్య సంధ్య (21)ను కొట్టి చంపిన కేసులో ఇతను ఐదేళ్ల పాటు విశాఖపట్నం సెంట్రల్ జైలులో శిక్ష అను భవించాడు. గత ఏడాది జైలు నుంచి విడుదలైన రమేష్.. ఇంటికి వచ్చినప్పటి నుంచి తాగి వచ్చి తరచూ గొడవ పడుతుండేవాడు. ఈ క్రమంలోనే తండ్రి పింఛను డబ్బులు ఇవ్వలేదనే కారణంతో ఈ ఘాతుకానికి ఒడిగట్టాడని పోలీసులు నిర్ధారించారు.

...నిందితుడి కోసం గాలింపు....

మృతుడి భార్య నీలమ్మ, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు స్థానిక పోలీసులు హత్య కేసు నమోదు చేశారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని అంబులెన్సో ముంచంగిపుట్టు ఏరియా ఆసుపత్ర కి తరలించి, శవపరీక్ష అనంతరం బంధువులకు అప్ప గించారు. ప్రస్తుతం నిందితుడు పరారీలో ఉన్నాడని, అతని కోసం గాలింపు చర్యలు చేపట్టామని, రేప టికల్లా పట్టుకుంటామని జి.మాడుగుల సీఐ ఎస్. లక్ష్మ ణరావు తెలిపారు. ఈ కేసును అన్ని కోణాల్లోనూ విచా రిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనతో వెల్ల పాలెం గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. ఈ దర్యాప్తులో పెదబయలు, జి.మాడుగుల ఎస్ఐలు టి . వెం టేష్, పోలీసు క్లూస్ టీమ్ సిబ్బంది పాల్గొన్నారు.:-

ఎవరిదీ పాపం....? ఎందుకీ మౌనం....!?

బుచ్చియ్యపేట, మే 20 (మనసు లో మాట): మండలంలోని కొమ్మళ్లపూడి గ్రామపంచాయతీ శివారు బుదిరెడ్లపాలెం గ్రామంలోని నాయిని బ్రాహ్మణుల కాలనీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంచినీటి బోరును కొంతమంది తమ స్వార్థం కోసం తొలగించారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈసంఘటన జరిగి చాలా కాలం అవుతున్నా సంబంధిత శాఖ అదికారులు పట్టించుకోకపోవటం శోచనీయం. ప్రస్తుతం వేసవి రావటంతో మంచినీటి కోసం ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధించిన శాఖ అధికారులు స్పందించి, బోరును తొలగించిన వారిపై చర్యలు తీసుకొని, మంచినీటి బోరును పునరుద్ధరించాలని స్థానిక ప్రజలు కోరుచున్నారు.

నేడు కరక మరిడిమాంబ జాతర

బుచ్చియ్యపేట, మే 20 (మనసు లో మాట): మండలంలోని కరక గ్రామంలో గురువారం మరిడిమాంబ అమ్మవారి పండగ అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవ కమిటీ బుధవారం తెలిపింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు స్థానిక విలేకరులుతో మాట్లాడుతూ ఆలయాన్ని సర్వ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. ఆలయం వద్ద యువకుల సహాయ సహకారాలతో ప్రసాద వితరణ కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. గురువారం ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు, కుంకుమార్చనలు జరుగుతాయని చెప్పారు. మధ్యాహ్నం ముగ్గుల పోటీలు, పిడతల పోటీలు, గుర్రాల పందాలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేస్తామని తెలిపారు. రాత్రికి డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమం, బుర్రకథ, భారీగా విద్యుత్ అలంకరణ, భారీగా మందు గూడు సామాగ్రితో అంగరంగ వైభవంగా మరిడిమాంబ అమ్మవారు పండగ నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

తులసి మజ్జిగ చలివేంద్రం 20వ రోజు టైలర్స్ యూనియన్ పంపిణీ

ఎలమంచిలి టౌన్, మే20, మనసులో మాట, పట్టణంలో హరిజనపేట రామాలయం వద్ద ఏర్పాటుచేసిన శ్రీ తులసి మజ్జిగ చలివేంద్రం లో 20 వ రోజు బుధవారం నాడు టైలర్ యూనియన్ సభ్యులు పాల్గొని బాటసారిలకు మజ్జిగ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు వియ్యపు సత్తిబాబు, దుప్పట్ల శేషు, రమణ, కే భద్ర రావు, బి అప్పారావు, బి నాయుడు, పూడి శ్రీను, రామ్ గోవిందు, డి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో నేత్ర శస్త్ర చికిత్సలు

పార్వతీపురం మనసులో మాట, మే 20: జిల్లాలో అత్యుత్తమ నేత్ర వైద్య సేవలు అందుబాటులో ఉన్నట్లు ఈ నేత్ర వైద్య చికిత్సలు వినియోగించుకొని కంటి చూపును కాపాడుకోవాలని జిల్లా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ వైస్ చైర్మన్ డా భాస్కరరావు కోరారు. గ్రామాలలో నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిబిరంలలో నేత్ర పరీక్షలు చేసి కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) గుర్తించిన వారికి మరియు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నేత్ర వైద్య విభాగంలో రోజూ వారి నేత్ర పరీక్షలలో శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించిన వారికి ఉచితంగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి లో నేత్ర శస్త్ర చికిత్స నిపుణులు డా వెంకటేష్ మరియు సంజీవరక్ష ఫౌండేషన్ ద్వారా పాలకొండ శ్రీవిజయ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి లో డా కె.కె శ్రీనివాసచక్రవర్తి నేత్ర శస్త్ర చికిత్సలు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిర్వహించినట్లు మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత వసతి, భోజనం, కళ్ళ జొల్లు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు చేయించుకున్న రోగులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి పలు సూచనలు,జాగ్రతలు వివరిస్తూ కంటి రోగుల పట్ల అత్యంత శ్రద్ధ వహిస్తున్నారు.జిల్లా ఆసుపత్రిలో మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత గా తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థ మేనేజర్ డా సూర్య కౌశిక్ కు రోగులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆప్తలమిక్ అధికారులు కృష్ణారావు,శ్రీనివాసరావు మరియు ఎన్జీవో చైర్మన్ డా దూబ పద్మావతి, ఆసుపత్రి ప్రతినిధి కె ధర్మారావు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీలతో మమేకమైన ఎమ్మెల్యే మాధవమ్మ బృందం

- క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి పక్కా ప్రణాళిక

నెల్లిమర్ల,మే 20: మనసులో మాట న్యూస్; పూసపాటిరేగ మండలంలోని చౌడువాడ పంచాయతీ పరిధిలోని రోల్ చప్పడి, కృష్ణాపురం, రీసుపేట, కొణతల పాలెం మరియు కోనయ్యపాలెం గ్రామాల్లో ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఆదేశాల మేరకు జనసేన నాయకుల బృందం బుధవారం క్షేత్రస్థాయి పర్యటన చేపట్టింది. ఉపాధి హామీ పథకం పనులను పర్యవేక్షించడమే కాకుండా, కూలీల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం.

కూలీల యోగక్షేమమే లక్ష్యం

పర్యటనలో భాగంగా కూలీలు పనిచేస్తున్న ప్రదేశాలకు వెళ్లిన నాయకులు, వారికి అందుతున్న వసతులు, పని గంటలు మరియు వేతనాల చెల్లింపులో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. కూలీలకు ఎటువంటి ఆటంకాలు కలగకుండా పనులు సజావుగా సాగేలా చూడాలని ఎమ్మెల్యే సూచించినట్లు నాయకులు తెలిపారు.

"ప్రతి సమస్యకూ పరిష్కారం చూపుతాం"

ఈ సందర్భంగా కొవ్వాడ అగ్రహారం మాజీ సర్పంచి, జనసేన నాయకులు కోట్ల రఘు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి. కూలీల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

నిరంతర పర్యవేక్షణ:

గ్రామాల్లో కేవలం పనుల పరిశీలనే కాకుండా, మౌలిక వసతులు, తాగునీరు, మరియు ఇతర కనీస సౌకర్యాల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నాం.

సత్వర పరిష్కారం

"ప్రజల నుంచి వచ్చిన ప్రతి సమస్యను ఎమ్మెల్యే లోకం నాగ మాధవి గారి దృష్టికి తీసుకెళ్తాం. అలాగే, సంబంధిత పంచాయతీ ప్రత్యేకాధికారులతో సమన్వయం చేసుకుని, సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకుంటాం. ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చే వరకు పోరాడుతాం" అని కోట్ల రఘు స్పష్టం చేశారు.

గ్రామాల్లో ఉత్సాహం

ఎమ్మెల్యే బృందం నేరుగా గ్రామాలకే వచ్చి తమ సమస్యలను వినడం పట్ల కూలీలు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. స్థానికంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు ఈ పర్యటనలో చురుగ్గా పాల్గొని, ప్రజలకు అందుబాటులో ఉంటామని భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో మరింత సమర్థవంతంగా గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి పంచాయతీ ప్రత్యేక అధికారులను నాయకులు కలిసి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పూసపాటిరేగ మండల జనసేన నాయకులు, కార్యకర్తలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో కెమిస్టుల నిరసన ప్రదర్శన

గరివిడిచీపురుపల్లి పట్టణాల్లో మెడికల్ షాపులు బంద్

గరివిడి, మే 20: అఖిల భారత కెమిస్టుల సమైక్య పిలుపుమేరకు గరివిడిచీపురుపల్లి పట్టణాల్లోని కెమిస్టులు బుధవారం ఒకరోజు మెడికల్ షాప్ బంద్ నిర్వహించి తమ నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలోని అన్ని మెడికల్ దుకాణాలను మూసివేసిన ఫార్మసీ యజమానులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్రదర్శన నిర్వహించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రిస్క్రిప్షన్‌లను సరిచూడకుండా ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలు జరగడం, భారీ డిస్కౌంట్లతో స్థానిక మెడికల్ షాపులకు నష్టం కలిగించడం, ఏఐ ద్వారా సృష్టించబడిన నకిలీ ప్రిస్క్రిప్షన్‌లు, పోస్టు వైద్యుల పేరిట నకిలీ ఆన్‌లైన్ సంప్రదింపులు, ఒకే ప్రిస్క్రిప్షన్‌ను పలుమార్లు ఉపయోగించడం, నియంత్రిత మరియు సున్నితమైన ఔషధాల అక్రమ విక్రయాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విధానాలు ఫార్మసీ రంగ అభివృద్ధికి తీవ్ర ముప్పుగా మారుతున్నాయని పేర్కొన్నారు. అనంతరం గరివిడి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

తండ్రి వర్ధంతి సందర్భంగా సామాజిక సేవ

- డాక్టర్ జగన్ మోహన్

పార్వతీపురం (సీతానగరం)మనసులో మాట , మే20 : పేదలకు చేసే చిన్న సహాయం కూడా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని జిల్లా ఎన్.సి.డి మరియు ఆర్.బి.ఎస్.కె అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు పేర్కొన్నారు. బుధవారం తన తండ్రి తెర్లి గౌరినాయుడు (డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్) 20వ వర్ధంతి సందర్భంగా తన సోదరి డాక్టర్ హేమాక్షి తో కలసి స్వగ్రామం సీతానగరం మండలం బూర్జలో వృద్ధులు, బాలలకు గొడుగులు, స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా జగన్మోహన్ , డా హేమాక్షి మాట్లాడుతూ తమ తండ్రి వర్ధంతిని పురస్కరించుకుని ప్రతి సంవత్సరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. తమ తండ్రి కుష్ఠు రోగులకు 25 సంవత్సరాల పాటు వైద్య సేవలందించారని ఆయన సేవాభావం తమకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. సేవా దృక్పథంతో చేసే కార్యక్రమాలు ఎంతో సంతృప్తిని ఇస్తాయని పేర్కొన్నారు. అనంతరం అక్కడ వృద్ధులు, బాలల తో మాట్లాడి ఆరోగ్య సమాచారం తెలుసుకొని తగు జాగ్రత్తలు సూచించారు.

ఉపాధి హామీకి 100% కేంద్రమే నిధులు ఇవ్వాలి

- కొండకరకాం సచివాలయం వద్ద ఉపాధి కూలీల ధర్నా

విజయనగరం, మే 20 (మనసులో మాట) : కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఇటీవల తెచ్చిన వి బి గ్రామ్ జీ పథకాన్ని రద్దుచేసి, 100% ఉపాధి హామీ నిధులను కేంద్రమే ఇవ్వాలని, రాష్ట్రాలపై భారాల వేయొద్దని, ఫేషియల్ యాప్ రద్దు చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో కొండకరకాం సచివాలయం వద్ద ఉపాధి హామీ కూలీలు బుధవారం ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. అంతకుముందు చెరువులో ఏర్పాటుచేసిన సమావేశంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎ. జగన్మోహన్రావు ఉపాధి హామీ కూలీలు ఉద్దేశించి మాట్లాడారు. వామ పక్షాలు పోరాడి సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలో బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం రద్దుచేసి వి బి గ్రామ్ జీ పథకాన్ని ప్రారంభించిందని, ఈ పథకంతో అత్యధిక మంది దళితులు , పేదలు, వృత్తి దారులు, కూలీల ఉపాధి పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రం వాటా 90 % నుంచి 60 శాతానికి కుదించి, రాష్ట్రాలపై 40 శాతం భారం వేస్తుందని, అది కూడా ముందు రాష్ట్రాలు డబ్బులు చెల్లిస్తే ఆ మేరకు కేంద్రం బడ్జెట్ ఇస్తుందనే కండిషన్ తో ఉపాధి పనికి ఉరి బిగించిందని మండిపడ్డారు. మందుటెండల్లో రెండు పూటల పని, పేస్ యాప్ ను పెట్టడం వెనుక కార్మికుల సంఖ్యను తగ్గించు కోవడమేనన్నారు. వలసల నివారణ జరగాలంటే 200 రోజుల పని, రోజుకు 600 కూలి ఇవ్వాలని, పాత చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని, పని ప్రదేశంలో మజ్జిగ, టెంట్లు, మంచినీరు ఏర్పాటు చేయాలని, రవాణా చార్జీలు, పార, గుణపాం , తట్టలు పనిముట్లు మజూరు చార్జీలు చెల్లించాలని, వేసవి అలవెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాత చట్టం ప్రకారం పని డిమాండ్ ఉపాధి కూలీలకు ఉండాలని, 14 రోజుల్లో పని చూపించక పోయినా, బిల్లులు చెల్లించక పోయినా ప్రభుత్వమే చట్ట ప్రకారం బాధ్యత వహించాలన్నారు. అందు కోసం ఉపాధి హామీ కూలీలంతా ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

మున్సిపల్ కార్మికులకు ఒక పూట పని మాత్రమే పెట్టాలి : సిఐటియు

ఎండల తీవ్రత రీత్యా పట్టణ ప్రజలకు రక్షణ చర్యలు చేపడుతూనే మున్సిపల్ కార్మికులను ఉదయం పని నుంచి మినహాయించి ఒక పూట పని మాత్రమే పెట్టాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన ఆదేశాలను విజయనగరం కార్పొరేషన్ లో అమలు చేయాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ & ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ కమిషనర్, మున్సిపల్ ప్రజారోగ్య అధికారి వారికి విజ్ఞప్తి చేసింది. బుధవారం స్థానిక వైయస్సార్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బి. భాస్కర్ రావు, ఎ. జగన్మోహన్రావులు మాట్లాడుతూ మే 20 నుంచి 26 వరకు ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వడదెబ్బ బారిన పడకుండా ప్రజలకు, వాహనదారులకు రక్షణ చర్యలు చేపడుతూనే మున్సిపల్ కార్మికులకు ఉదయం పని నుంచి మినహాయించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి చేసిన ప్రకటన స్వాగతిస్తున్నామని, విజయనగరం కార్పొరేషన్ లో అమలకు అధికారుల చర్యలు తీసుకోవాలని కోరారు. గత సంవత్సర కాలంగా మున్సిపల్ కార్మికులకు చెప్పులు, సబ్బులు, నూనెలు, మాస్కులు, గ్లౌజులు, షూ వంటి రక్షణ పరికరాలు, ఇవ్వలేదని, చీపుర్లు, పారలు, పుస్కాట్లు, బల్లలు వంటి పనిముట్ల కొరత తీవ్రంగా ఉందని, వీటిని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే మంచి జరుగుతుందని కార్మికులంతా భావించారని, అందుకు భిన్నంగా నీతి అయోగ్ చెప్పిందని వర్క్ ఔట్సోర్సింగ్ విధానం అమలు చేస్తున్నారని, తక్షణమే దీన్ని రద్దు చేసి సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాల మేరకు శాశ్వత స్వభావం కలిగిన ఒకే తరహా పనిచేస్తున్న కార్మికుల అందర్నీ పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మరణించిన, రిటైర్మెంట్ అయిన కార్మికుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుందని వారి ఖాళీలు భర్తీ కాకపోవడంతో ఉన్న కార్మికుల పైనే పని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అటువంటి కార్మికుల బిడ్డలకు ఉద్యోగం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. 2023 డిసెంబర్ 26 నుంచి జనవరి 11 వరకు 17 రోజుల సమ్మె సందర్భంగా నాటి ప్రభుత్వ అధికారులతో కూడిన రాతపూర్వక ఒప్పందాలకు జీవోలు ఇవ్వాలన్నారు. పర్మినెంట్ కార్మికుల సెలవు జీతాలు, డి ఏ బకాయిలు చెల్లించాలని, 12వ పిఆర్సీ ప్రకటించి కార్మికుల వేతనాలు పెంచాలని, మున్సిపాలిటీ నేరుగా జీతాలు చెల్లించాలని, తరుడు పార్టీ కార్మికులకు ఆప్కాస్ కార్మికులతో సమానంగా వేతనాలు చెల్లించాలని కోరుతూ మే 21 నుంచి 28 వరకు మస్తర్ పాయింట్లు వద్ద నిరసనలతో పాటు సంతకాలను సేకరిస్తామని, అనంతరం శాసనసభ్యులకు వినతి పత్రం ఇస్తామని తెలిపారు. అప్పటికి పరిస్థితిలో మార్పు రాకపోతే రాష్ట్ర ఉద్యమానికి సిద్ధం కాబోతున్నామన్నారు. సమావేశంలో యూనియన్ నాయకులు రజిని, కృష్ణ, మోహన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

జలధార-జలహారతి పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ డా.ఎస్.ప్రభాకరరెడ్డి

పార్వతీపురం మనసులో మాట జిల్లా ప్రతినిధి , మే 20: జిల్లాలో జరుగుతున్న జలధార – జలహారతి పనుల్లో జాప్యం తగదని, నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా.ఎస్.ప్రభాకర రెడ్డి హెచ్చరించారు. ఉపాధిహామీ కింద మంజూరుచేసిన అన్నిపనులు పురోగతి కావాలని, లేదంటే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. ప్రస్తుతం కొత్త పనులను మంజూరుచేసుకోవలసిన అవసరం లేదని, ఇప్పటికే మంజూరై ప్రారంభమైన పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. అదేవిధంగా మంజూరుచేసుకొని, ప్రారంభం కాని పనులు ఉంటే వాటిని వెంటనే ప్రారంభించి, పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇంతవరకు ప్రారంభించిన పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి, రాష్ట్రస్థాయిలో జిల్లాను ముందంజలో ఉంచాలని కలెక్టర్ కోరారు. బుధవారం ఉదయం జలధార – జలహారతి పనులపై సంబంధిత అధికారులు, ఎంపీడీఓలు, సహాయ ఇంజినీరింగ్ అధికారులతో కలెక్టర్ వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 11వేల పైచిలుకు పనులను గుర్తించగా, వాటిలో 10,203 పనులకు మంజూరు ఉత్తర్వులు జారీచేయడం జరిగిందని అన్నారు. పనులలో ఇప్పటికే ప్రారంభమైన పనులను త్వరితగతిన పూర్తిచేయాలని, ప్రారంభానికి సిద్ధంగా ఉన్న పనులను తక్షణమే ప్రారంభించి, యుద్ధప్రాతిపదికన వాటిని పూర్తిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. జిల్లాలో జోరుగా పనులు జరుగుతున్నప్పటికీ, పూర్తిచేసిన పనులను ఆన్ లైన్ నందు నమోదు చేయకపోవడం వలన జిల్లా వెనుకబడే అవకాశం ఉందన్నారు. కావున అటువంటి వాటికి తావులేకుండా, ఇకపై ప్రతీరోజు ప్రగతిని కనబరస్తూ, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని ఆన్ లైన్ నందు నమోదు చేయాలని హితవు పలికారు. మండలంలో జరుగుతున్న జలధార పనులను ఎంపీడిఓలు ప్రతీరోజూ పర్యవేక్షించాలని, పనుల్లో నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు తీసుకోవడానికి వెనుకాడబోవద్దని సూచించారు. పనులు మంజూరైనప్పటికీ, పురోగతిలో వెనుకంజ ఉన్న మండలాల్లో అందుకు గల కారణాలపై విశ్లేషించుకొని, ఇకపై పురోగతి ఉండేలా ఎంపీడీఓలు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.
ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, సబ్ కలెక్టర్లు ఆర్.వైశాలి, పవార్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా అటవీ శాఖాధికారి జి.ఎ.పి.ప్రసూన, జిల్లా నీటియాజమాన్య సంస్థ పథక సంచాలకులు కె.రామచంద్రరావు, ఎంపీడీఓలు, డిడబ్ల్యుఆర్ఎ, డీడీ గ్రౌండ్ వాటర్, ఈఈ ఇరిగేషన్, ఉపకార్యనిర్వాహక, సహాయ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ

గాజువాక (మనసులోమాట)మే 20.. గాజువాక టీడీపీ పార్టీ కార్యాలయంలో గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ది పొందిన పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కష్టసుఖాలలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు వంటి క్లిష్ట పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రజలకు ఉపశమనం కల్పించడం కూటమి ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

జిల్లాలో ఈనెలఖరి నాటికీ హౌసెలిస్టింగ్ సెన్సస్ ఎన్యూమరేషన్ ప్రక్రియ వంద శాతం పూర్తి కావాలి

- జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసు లో మాట) : నిర్ణయించిన గడువు లోగా జిల్లాలో సెన్సస్ హౌస్ లిస్టింగ్ సెన్సస్ ఎన్యూమరేషన్ -2027 ప్రక్రియ 100 శాతం పూర్తీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ తెలిపారు. జిల్లా కలెక్టర్ మరియు ప్రిన్సిపల్ సెన్సస్ అధికారి విజయ క్రిష్ణన్ ను జాయింట్ డైరెక్టర్ అఫ్ సెన్సస్ డిపార్ట్మెంట్ దయసాగర్, జిల్లా సెన్సస్ ఇంచార్జి జోషి ని బుధవారం ఉదయం కలెక్టర్ చాంబర్లో కలిశారు. ఇందులో భాగంగా జిల్లాకు సంబంధించి ఇండ్ల గణన 80 శాతం పూర్తీ అయిందని, నిర్దేశించిన సమయం ఈనెలాఖరి నాటికీ సెన్సస్ హౌసెలిస్టింగ్ సెన్సస్ ఎన్యూమరేషన్ -2027 ప్రక్రియ 100 శాతం పూర్తీ అయ్యే విధంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. సెల్ఫ్ ఎన్యూమరేషన్ గుర్తింపు నెంబర్ ల ద్వారా ఇనుమేర్తషన్ ప్రక్రియ పెండింగ్ ఉందని అదేవిధంగా ఈనెల 21 నుంచి 25 వరకూ ఇన్స్టిట్యూషనల్ హౌసెస్ స్పెషల్ సర్వే చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే ఈనెల 26 నుంచి 30 వరకూ డోర్ లాక్డ్ హౌసెస్ అండ్ ఖాళీగా యున్న గృహాల సర్వే స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని, ఈ సందర్భంగా జాయింట్ డైరెక్టర్ దయసాగర్, జిల్లా కలెక్టరు విజయ క్రిష్ణన్ కు వివరించారు. ఈ కార్యక్రమం లో కోఆర్డినేషన్ సెక్షన్ పర్యవేక్షకులు ఎస్ఎస్ వీఎస్ నాయుడు (వాసు), సిబ్బంది పాల్గొన్నారు.

లక్ష్యంతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు : ఎస్పీ

విజయనగరం (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 20 : విద్యార్థులు చిన్నప్పటినుంచే లక్ష్యాలను నిర్దేసించుకొని క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని ఎస్పీ ఎ.ఆర్. దామోదర్ తెలిపారు. విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం, గంగుబూడి గ్రామంలో శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులు స్వామి ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు సన్మాన కార్యక్రమం బుధవారం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమానికి ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో విజయనగరం జిల్లా, ఎల్.కోట మండలం, గంగుబూడి గ్రామానికి చెందిన బాలికలు కుమారి వై. ఉమాపార్వతి పదవ తరగతి ఫలితాలలో 594 మార్కులు, కుమారి కొసురు పూర్ణిమ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో 464 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానాలలో నిలిచి తమ తల్లిదండ్రులకు, గురువులకు, ఊరికి, పాఠశాలకు, విజయనగరం జిల్లాకు మంచి పేరు తెచ్చారని, మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు. పల్లెటూరులో ఒక ప్రభుత్వ పాఠశాలలో చదువుకుని జిల్లాలో ప్రథమ స్థానం సాధించటం నిజంగా ఒక గొప్ప విషయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విదార్థులు ప్రైవేటు పాఠశాల విదార్థులతో పోటీ పడే స్థాయికి చేరుకున్నారని, ఇది మంచి పరిణామమని అన్నారు. విదార్థులు చదువుతోపాటు సాంకేతికంగా వచ్చే మార్పులను గమనిస్తూ, అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోందని, ఇందులో భాగంగా భోగాపురంలో విమానాశ్రయం వస్తుందని, మనకి దగ్గరలో గూగుల్ డేటా సెంటర్ కూడా వస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ నైపుణ్యాలను మెరుగుపర్చుకొని, తాము ఎంచుకున్న రంగంలో ఉన్నత స్థానాలకు ఎదిగి, మంచి విజయాలను సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులు స్వామి ప్రజలకు అనేక మంచి కార్యక్రమాలు చేపడుతున్నారని కొనియాడారు. మహిళలు, పిల్లల రక్షణ, భద్రతకు జిల్లా పోలీసుశాఖ అత్యంత ప్రాధాన్యత కల్పిస్తుందని, ఇందులో భాగంగా జిల్లాలో అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఆపద సమయాల్లో తమ స్వీయ రక్షణకు, ఆత్మరక్షణ మెళుకువలు విద్యార్థినులకు నేర్పించడంతో పాటు, వారికి రక్షణగా ఉండే చట్టాలు పట్ల అవగాహన కల్పిస్తున్నామన్నారు. చదువుకొనే సమయంలో విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా లక్ష్య సాధన వైపు నడవాలన్నారు. యువత గంజాయి జోలికి పోవద్దని, గంజాయి గురించి ఏదైనా సమాచారం తెలిస్తే వెంటనే 1972కు సమాచారం అందించాలని కోరారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనంపై వెళ్ళేటప్పుడు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని, "అమ్మ జన్మనిస్తే హెల్మెట్ పునర్జన్మని ఇస్తుందని" తెలిపారు. ప్రజలకు ఏ అపాయం వచ్చినా డయల్ 100/112 ఫోన్ చేసి, పోలీసులు సహాయం పొందవచ్చునని తెలిపారు. జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన కుమారి వై.ఉమా పార్వతి, కుమారి కొసురు పూర్ణిమలను ఎస్పీ సన్మానించి, మేమోంటోలు అందచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్యసాయి దివ్యామృతం వ్యవస్థాపకులు స్వామి, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ ముర్రు ముత్యాలనాయుడు, ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు, ఎల్.కోట ఎస్ఐ రామకృష్ణ, ఎస్సీ సిఐ ఎ.వి.లీలారావు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పెదబయలు మార్కెట్ యార్డ్ శుభ్రపరచండి

పెదబయలు మే 20 మనసులో మాట : పెదబయలు మండల కేంద్రంలో గల సంత మార్కెట్ యార్డు పరిస్థితి ఒకసారి గమనించగలరు పంచాయతీ అధికారులు శుభ్రత పరిశుభ్రత లోపం వల్ల దుర్గంధం విడుదలడం వల్ల చుట్టుపక్కల ఉన్నటువంటి ఇద్దరు ఆదివాసి కుటుంబ సభ్యులు విశాఖ కే జి హెచ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు వెంటనే అధికారులు స్పందించి ఈ కుటుంబాలుగా ఆదుకోవాలని ఈ ప్రాంత చుట్టుపక్కల నివసిస్తున్నటువంటి ఆదివాసి కుటుంబాలకు జ్వరాలు రాకుండా నివారణ చర్యలు చేపట్టే దాంట్లో అధికారులు నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి పరిస్థితి కనిపిస్తుంది. ఇప్పటికే తొలకరి వర్షాలు కురవడం వల్ల చెత్తాచెదారం కుళ్లిపోయి రోగాలు బారిన పడుతున్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛంద స్వచ్ఛభారత్ పేరుతో కొట్లాది రూపాయలు ప్రజాధనాన్ని పంచాయతీలు ఇచ్చి దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. ఇక్కడ ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది ఇది ఇక్కడ ఉన్నటువంటి దుస్థితి ఇది ప్రభుత్వ లోపమా అధికారుల నిర్లక్ష్యమా! ఇప్పటికైనా వెంటనే పంచాయతీ అధికారులు స్పందించాలి శుభ్రత పరిశుభ్రత వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్. బొండా సన్నీ బాబు ఆదివాసీ గిరిజన సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు కోరారు.

నాణ్యతా ప్రమాణాల గల వస్తువులనే కొనుగోలు చేయాలి

- బి ఐ ఎస్ జాయింట్ డైరెక్టర్ టి.అర్జున్

పార్వతీపురం (సీతంపేట) మనసులో మాట , మే 20 : నాణ్యతా ప్రమాణాల గల వస్తువులనే వినియోగదారులు కొనుగోలు చేయాలని జాయింట్ డైరెక్టర్ టి.అర్జున్ సూచించారు. బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ప్రమాణాలు, ఐ ఎస్ ఐ మార్క్ నాణ్యత గల ఉత్పత్తులనే ప్రజలు వినియోగించాలని పేర్కొన్నారు. మార్కెట్లో లభించే విభిన్న రకాల ఉత్పత్తుల నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, నకిలీ లేదా నాణ్యత లేని ఉత్పత్తుల పట్ల ప్రజలు చైతన్యవంతులు కావాలని పేర్కొన్నారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణకు, నాణ్యతా ప్రమాణాలపై అవగాహన కల్పించడం ద్వారా మహిళలను ఆర్థికంగా, సామాజికంగా సాధికారత వైపు నడిపించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని వివరించారు. సీతంపేట ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ ఆదేశాల మేరకు బి.ఐ.ఎస్, సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో డి ఆర్ డి ఏ - ఎస్ హే జి గ్రూపు సభ్యులకు ప్రత్యేక అవగాహన సదస్సు కార్యక్రమం సీతంపేట ఐటీడీఏ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ ఉత్పత్తుల పట్ల ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు పిలుపునిచ్చారు. మహిళలు, విద్యార్థులు, వినియోగదారులు నాణ్యతా ప్రమాణాలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.లావణ్య దీప్తి, ఏపీఓ చినబాబు, డీఆర్డీఏ డీపీఎం ఆర్.వి.రమణ, వెలుగు ఏపీఎం కమలకుమారి, ఎస్ జీఎంవీస్ సభ్యులు ఆర్.ఊర్మిళ, టి.దమయంతి,సంబంధిత అధికారులు, పొదుపు సంఘాల మహిళలు ఈ శిక్షణా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికుల కనీస పెన్షన్ తొమ్మిది వేలు ఇవ్వాలి

అనకాపల్లి జిల్లా అల్ పెన్షనర్స్, రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధి దీనబందు

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసు లో మాట) : అనకాపల్లి దొడ్డి రామనాయుడు భవన్ లో బుధవారం అనకాపల్లి జిల్లా ఆల్ పెన్షనర్స్ మరియు రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా మహాసభ జరిగింది. ముఖ్యఅతిథి అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దీనబందు మాట్లాడుతూ జీవితమంతా పరిశ్రమంలోనూ, వివిధ సంస్థల్లోనూ పని చేసి రిటైర్డ్ అయిన ఉద్యోగులు, కార్మికులు కనీస పెన్షన్ లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని. ఈపీఎఫ్ 95 పెన్షన్దారులు ప్రభుత్వ విధానం వల్ల దుర్భర జీవితాలు గడుపుతున్నారన్నారు. ఇప్పుడిస్తున్న పెన్షన్ వైద్య ఖర్చులకు కూడా సరిపోవడం లేదని. కనీస పెన్షన్ రూ.9000 రూపాయలు చెల్లించాలని ఆయన అన్నారు. ప్రతి ఆరు నెలలకి డిఎ కలపాలని, పెన్షన్ దారులకు భార్యా,భర్తలకు మెడికల్ సౌకర్యం కల్పించాలని, రైల్వేలో రాయితీలు సీనియర్ సిటిజన్ పునరుద్ధరణ చేయాలని, అందరికీ హెయిర్ పెన్షన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెన్షన్ దారులకు పిఆర్సి అమలు చేయకపోవడం పెరిగిన డిఎని కలపాకపోవడంతో కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర కార్యదర్శి కె.సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వలన పెన్షన్ దారులు ఇబ్బందులు పడుతున్నారని రిటైర్ అయిన వారిని ప్రభుత్వం కనీసం పట్టించుకోవడంలేదన్నారు. ఈ కార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.పీ. కుమార్, రూరల్ ఎలక్ట్రిసిటీ సంస్థ నుంచి దేవుడుబాబు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

రామవరం లో విజయవంతంగా స్వచ్ఛపథం

గంట్యాడ, మే 20 (మనసులో మాట): గంట్యాడ మండలం రామవరం గ్రామపంచాయతీలో బుధవారం స్వచ్ఛ పథం కార్యక్రమం విజయవంతంగా జరిగింది. మండల స్థాయి అధికారులు వివిధ హోదాలో ఉన్న రాజకీయ పార్టీల నాయకులు సచివాలయ ఉద్యోగులు గ్రీన్ అంబాసిడర్లు స్థానికులు పాల్గొని శ్రమదానంతో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి డిప్యూటీ ఎంపీడీవో విజయ్ కుమార్ వైసీపీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పీరుబండి జైహింద్ కుమార్, లక్ష్మీదాం పిఎసిఎస్ అధ్యక్షులు టిడిపి నాయకులు చుక్క వెంకట్రావు లు కార్యక్రమంలో పాల్గొని శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేశారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి దిలీప్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆర్ వి రమణ మూర్తి మాట్లాడుతూ స్వచ్ఛ గ్రామాలు అందరి లక్ష్యం కావాలన్నారు.

ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి: కమిషనర్

విజయనగరం టౌన్, మే 20 (మనసులో మాట) : రానున్న కొద్ది రోజుల పాటు నగరంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు, తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని, కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ బాలస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. తీరప్రాంత జిల్లాల్లో తీవ్ర వడగల్పులపై ప్రభుత్వం హై అలర్ట్ ఆదేశాలు ఇచ్చినట్లు పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్ కుమార్ వెల్లడించారన్నారు. ఈ మేరకు బుధవారం నుండి 26వ తేదీ వరకు వడగాల్పుల తీవ్రత పెరుగుతుందని వాతావరణ శాఖ అంచనా వేసినట్లు తెలిపారు. కావున ప్రజలు అత్యవసర సేవలకై మాత్రమే బయటకు రావాలని, లేదంటే ఇళ్లల్లో ఉండడం మంచిదని సూచించారు. తరచూ కాచి చల్లార్చిన తాగునీటిని తీసుకోవాలన్నారు. శరీరంలో ఉష్ణోగ్రతలు పెరిగినట్లయితే కొబ్బరినీళ్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు లేదా ఉప్పు, పంచదార కలిపిన ద్రావణం స్వీకరించాలన్నారు. జ్వరం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లయితే వైద్యుణ్ణి సంప్రదించాలని చెప్పారు. నగర వ్యాప్తంగా 10 చలివేంద్ర కేంద్రాలు ఏర్పాటు చేశామని, వాటిని వినియోగించుకోవాలని చెప్పారు. పక్షులకు అవసరమైన నీటిని ఇళ్ల కారిడారుల్లో ఏర్పాటు చేయాలని ప్రజలకు సూచించారు. కార్పొరేషన్ సేవలు అవసరమైనట్లయితే తమ కార్యాలయం కాల్ సెంటర్ నెంబర్ 98499 06486 నకు సంప్రదించాలని సూచించారు.

బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు ఉండరాదు

నగరంలో బహిరంగ ప్రదేశాలలో, రహదారుల ప్రక్కన భవన వ్యర్థాలు, నిర్మాణ సామగ్రి ఉండరాదని సిబ్బందికి కమిషనర్ బాలస్వామి ఆదేశించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా బుధవారం పలు ప్రాంతాల్లో పర్యటించిన ఆయన పారిశుధ్య విధానాలను గమనిస్తూనే, భవన వ్యర్థాల స్థితిగతులను పరిశీలించారు. అక్కడక్కడ నిర్మాణ సామాగ్రి, భవన వ్యర్థాలు ఉండడాన్ని గమనించి తక్షణమే వాటిని సి అండ్ డి వేస్ట్ కేంద్రానికి తరలించాలని ఆదేశించారు. అలాగే ఎవరైనా వ్యక్తులు భవన వ్యర్థాలను నిర్లక్ష్యంగా బహిరంగ ప్రదేశాలలో ఉంచినట్లయితే అట్టి వారిపై అపరాధ రుసుములు వసూలు చేయాలని ఆదేశించారు. అలాగే ప్రజలలో సి అండ్ డి వేస్ట్ కేంద్రాలపై విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. ఆయా కేంద్రాలలో భవన వ్యర్థాలను వర్గీకరించి మరలా పునర్వినియోగించే చర్యలు చేపడతామన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతీ ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం అన్న క్యాంటీన్ ను సందర్శించి, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీశారు.

వ్యవసాయ కార్మిక సంఘం సచివాలయం ఎదుట నిరసన

ఎస్. రాయవరం, మే20,(మనసులో మాట): మండలకేంద్రమైన ఎస్ రాయవరం గ్రామ సచివాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యమ్ సత్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం వ్యవసాయ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయానికి తాళం వేసి ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా ఆందోళన నిర్వహించారు. అనంతరం గ్రామ కార్యదర్శి కె. శ్రీ ని వాసరావు కుడిమాండ్లతో కూడిన వినతిపత్రం సమర్పించారు. వ్యవసాయకార్మిక సంఘంజిల్లా అధ్యక్షుడు యమ్ సత్యనారాయణ మాట్లాడుతూ...గ్రామీణ పేదలు, వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ పథకంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరిపడా పనిదినాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు. ఫేస్ యాప్ ద్వారా హాజరు పేరుతో, సర్వర్ బిజీ టెక్నికల్ ఇష్యూ కారణాలతో కూలీలకు పని లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలకు ఇబ్బందికరంగా ఉంటున్న ఫేస్ యాప్ తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో మంచినీళ్ల సౌకర్యం, చలువ పందిళ్లు, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, మజ్జిగ, లాంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు, పనిముట్లు ఉచితంగా మంజూరు చేయడానికి బడ్జెట్లో తగిన నిధులను కేటాయించాలని కోరారు. పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. నేటి నుండి పది రోజులపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో అన్ని సచివాలయాల వద్ద నిరసన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం జూన్ 1వ తారీఖున మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధం అవుతున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్. రాయవరం గ్రామ నాయకులు ఈశ్వరరావు, పోతూ రాజు మంగ దేవి, కుమారి, అప్పారావు, నాగమణి,రాజులమ్మ, కుమారి,సన్యాసమ్మ, లతోపాటు ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

అనకాపల్లి లో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసు లో మాట): అనకాపల్లి లో బుధవారం పలు చోట్ల జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అనకాపల్లి ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యంలో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు ను పురస్కరించుకొని శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో ఎన్టీఆర్ పేరున పూజా కార్యక్రమం జరిపారు. అనంతరం అనకాపల్లి రింగ్ రోడ్డు జంక్షన్ లోని సన్ కాస్ట్ ల్ హోటల్ ప్రాంగణంలో రక్తదాన శిబిరం నిర్వహించారు . అలాగే రింగురోడ్డు వద్ద కేక్ కటింగ్ జరిపారు. తదనంతరం 2000 మందికి భారీ అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు ఎస్వి రమణ కుమార్, బుద్ధ జగదీష్ గాంధీ, అల్లు సురేష్ యాదవ్, కరణం సర్వేశ్వరరావు, సరగడం శంకర్, కోయిలాడ ఈశ్వర్, బొడ్డేడ గిరీష్ ఈశ్వర్, ఉల్లింగల సంతోష్,వనం సతీష్, దాడి అప్పారావు, సరగడం సురేష్, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

సర్వేజనా ఐక్యవేదిక పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహణ

జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అనకాపల్లి ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో సర్వేజనా ఐక్యవేదిక పర్యవేక్షణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 25 మంది బ్లడ్ డొనేషన్ చేసి జూనియర్ ఎన్టీఆర్ పై ఉన్న అభిమానం చాటుకున్నారు.

ఈ కార్యక్రమం లో సర్వేజనా ఐక్యవేదిక వ్యవస్థాపకులు కోరిబిల్లీ పరి, లాస్ట్ రైడ్ డైరెక్టర్ నవీన్, అల్లు సురేష్, పొలమరశెట్టి సూర్య, మేనెక్కో మురళి, తేజ, రవి రాజు, అమ్మ బ్లడ్ బ్యాంకు ఆర్గనైజర్స్ సూరిశెట్టి రమణ కుమార్, బుద్ధ గాంధీ, శరగడం శంకర్, కర్ణం సర్వేశ్వరరావు, కోయిలాడ ఈశ్వర్, బొడ్డేడ గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పని కల్పనలో రాష్ట్రంలో అగ్రగామిగా విజయనగరం

- రోజుకు సుమారు 2.43 లక్షల మంది హాజరు - వ్యవసాయ అనుబంధ రంగాలకు పెద్దపీట - కొండంత అండగా "ఫిష్ పాండ్స్" త్రవ్వకం

విజయనగరం, (మనసులో మాట) జిల్లా ప్రతినిధి, మే 20 : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లోని వేతన శ్రామికులకు నిరంతర ఉపాధిని కల్పించడంతో పాటు, దీర్ఘకాలిక జీవనోపాధిని మెరుగుపరిచే దిశగా జిల్లా యంత్రాంగం అడుగులు వేస్తోంది. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జలధార-జలహారతి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఫలితంగా రోజువారీగా వేతనదారులకు పని కల్పించడంలో విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కనీసం 60 శాతం పనులను వ్యవసాయం మరియు దాని అనుబంధ రంగాలకు కేటాయించాల్సి ఉండగా, ఇందులో భాగంగానే సామాజిక పనుల కింద చేపల చెరువుల త్రవ్వకం ప్రతిపాదనలను వేగవంతం చేసి క్షేత్రస్థాయిలో విజయవంతంగా అమలు చేస్తున్నారు. ముఖ్యంగా వేసవి కాలంలో ఇతర వ్యవసాయ పనులు లేకపోవడం వల్ల జిల్లాలో ఉపాధి హామీ పనులకు వేతనదారుల నుండి భారీగా డిమాండ్ ఏర్పడింది. ఈ తరుణంలో శ్రామికులకు చేతినిండా పనిని కల్పిస్తూనే, మరోవైపు భూగర్భ జలమట్టాలను పెంచాలనే ద్వంద్వ లక్ష్యంతో జిల్లా యంత్రాంగం ప్రతి మండలంలో ఈ ఫిష్ పాండ్ పనులను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. గతంలో బొబ్బిలి మండలం పారాధి గ్రామ పంచాయతీలో త్రవ్విన చేపల చెరువు ద్వారా అద్భుతమైన ఫలితాలు రాగా, అదే అనుభవంతో ఇప్పుడు చాలా మండలాల్లో ఈ పనులను ముమ్మరంగా సాగిస్తున్నారు. రాబోయే వర్షాకాలం నాటికి ఈ ఫిష్ పాండ్లను పూర్తి స్థాయిలో సిద్ధం చేసి, వర్షపు నీరు వీటికి చేరేలా సాంప్రదాయ జల వనరుల పునరుద్ధరణ పనులను కూడా శ్రామికులు వేగవంతం చేశారు. ఈ పనుల వల్ల వర్షపు నీటిని సమర్థవంతంగా సంరక్షించి, భూగర్భ జలాలను పెంపొందించడానికి వీలవుతుంది. అంతేకాకుండా, ఇలా నిల్వ చేసిన నీటిని తదుపరి కాలంలో చేపల పెంపకానికి ఉపయోగించుకుంటూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చవచ్చు. వర్షపు నీరు సహజంగా నిలిచిపోయే లేదా బయటకు పోయే చెరువుల ముందు భాగపు ఒడ్డు ప్రాంతాలలో వీటిని వ్యూహాత్మకంగా ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో ప్రస్తుతం చేపట్టిన ఫిష్ పాండ్ల ప్రగతి వివరాలను పరిశీలిస్తే... జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,265 పనులను గుర్తించగా, అందులో 1,068 పనులకు ఇప్పటికే పరిపాలనా అనుమతులు లభించాయి. ప్రస్తుతం 146 చోట్ల పనులు అత్యంత వేగంగా పురోగతిలో ఉండగా, మరో 51 పనులు భౌతికంగా పూర్తిగా పూర్తయ్యాయి. జిల్లా కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ, యంత్రాంగం సమిష్టి కృషి ఫలితంగా ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా "జలాధార-జలహారతీ" పనులతో కలుపుకొని రోజువారీగా రికార్డు స్థాయిలో మొత్తం 2,42,978 మంది వేతన దారులు పని చేస్తున్నారు. ఈ భారీ భాగస్వామ్యంతో, నిత్యం పనులకు హాజరవుతున్న వేతనదారుల సంఖ్యలో విజయనగరం జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించింది. ఈ పథకం అటు ఉపాధి శ్రామికుల కుటుంబాలకు కొండంత అండగా నిలుస్తూనే, ఇటు పల్లెల్లో జలసిరిని నింపుతోంది.

నాణ్యమైన, సురక్షితమైన త్రాగు నీరు అందివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

మోబైల్ వాటర్ క్వాలిటీ టెస్టింగ్ లెబరేటరీ తో పలు కాలనీల్లో నీటి పరీక్షలు - ఎన్టీఆర్ అసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసులో మాట): నాణ్యమైన, స్వచ్ఛమైన త్రాగునీరు అందివ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎన్టీఆర్ అసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్, జివిఎంసి 82 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి ఆళ్ళ రామచంద్రరావు అన్నారు. అనకాపల్లి పట్టణంలోని లక్ష్మినారాయణనగర్, వుడ్ పేట, గాంధీనగర్, అంజయ్యకాలనీ, ఏఎంసి కాలనీ, విజయరామరాజుపేట తదితర ప్రాంతాలలో బుధవారం మోబైల్ వాటర్ క్వాలిటీ టెస్టింగ్ లాబరేటరీ వాహనం తో త్రాగు నీరు పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్, 82 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి ఆళ్ల రామచంద్రరావు, అదే వార్డు టిడిపి ఇంచార్జి పోలవరపు త్రినాథ్, శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థాన చైర్మన్ అప్పికొండ గణేష్, అనకాపల్లి మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్ బర్నికాన రాము, నూకాంబిక అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ సూరే సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత వేసవి కాలంలో పట్టణ ప్రజలకు పూర్తి స్థాయిలో నాణ్యమైన, సురక్షితమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా అధికారులు, కూటమి నాయకులు సంయుక్తంగా ఈ మోబైల్ వాటర్ క్వాలిటీ టెస్టింగ్ లాబరేటరీ వాహనం తో తాగునీటి నాణ్యత పరీక్షల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ,అనకాపల్లి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్ ఆదేశాల మేరకు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి భీమరశెట్టి రాంకీ సూచనలతో ఈ త్రాగునీటి నాణ్యత పరీక్షలు జరుపుతున్నట్టు వారు తెలియజేశారు. కాగా పట్టణంలోని లక్ష్మీనారాయణ నగర్, వుడ్ పేట, గాంధీనగర్, అంజయ్య కాలనీ, ఏఎంసీ కాలనీ, విజయరామరాజుపేట తదితర కాలనీలలో కుళాయిల ద్వారా సరఫరా అవుతున్న తాగునీటి శాంపిల్స్‌ను సేకరించడం జరిగింది. ఆయా నీటి నమూనాలను అక్కడికక్కడే మొబైల్ ల్యాబ్ వాహనంలోని అత్యాధునిక పరికరాల ద్వారా పరీక్షలు జరిపారు. ముఖ్యంగా నీటిలో ఉండాల్సిన క్లోరిన్ శాతంతో పాటు టర్బిడిటీ, పి హెచ్ విలువలు, ఫ్లోరైడ్, ఐరన్, నైట్రేట్, అమ్మోనియా,టీడీఎస్, ఆర్సెనిక్ మరియు మైక్రో బయోలాజికల్ వంటి కీలకమైన పది రకాల పరీక్షలను లాబరేటరీ సిబ్బంది నిర్వహించారు. ఈ వేసవిలో ప్రజలకు నీటి ద్వారా వచ్చే అంటువ్యాధులు, డయేరియా వంటి రోగాలు సోకకుండా ముందస్తుగా నీటి శుద్ధతను పరీక్షించి సరఫరా చేయాలనే సంకల్పంతో శ్రమిస్తున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కు, స్థానిక ప్రజాప్రతినిధులకు ఈ వార్డులలోని ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 82 వ వార్డు జనసేన పార్టీ ఇంచార్జి,ఎన్టీఆర్ ఆసుపత్రి డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు, 82వ వార్డు టీడీపీ ఇంచార్జ్ పోలవరపు త్రినాథ్, శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ అప్పికొండ గణేష్, అనకాపల్లి మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ బర్నికాన రాము, నూకాంబిక అమ్మవారి దేవస్థానం డైరెక్టర్ సూరే సతీష్, కూటమి నాయకులు అప్పికొండ రాజా, కసిరెడ్డి వాసు, గైపూరి త్రిమూర్తులు, ముప్పిడి మణికంఠ, జీవీఎంసీ వాటర్ సప్లై డీఈ కె. గోపాలకృష్ణ, ఏఈ కె. హరీష్, ల్యాబ్ సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం ఆసుపత్రిలో రక్త నిల్వల పెంపునకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు ప్రత్యేక చొరవ

నర్సీపట్నం, మే 20 (మనసులో మాట).. నర్సీపట్నం ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పడిన తీవ్ర రక్త నిల్వల కొరతను అధిగమించేందుకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తక్షణ చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆసుపత్రిలో కేవలం 20 బ్లడ్ ప్యాకెట్లు మాత్రమే అందుబాటులో ఉండటంతో, బుధవారం ఆర్డీవో కార్యాలయంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో ఆయన అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు మే, జూన్ నెలల్లో తక్షణమే 200 నుంచి 250 బ్యాగుల రక్తాన్ని సేకరించాలని స్పీకర్ లక్ష్యంగా నిర్దేశించారు. నియోజకవర్గంలోని 101 పంచాయతీల నుంచి గ్రామానికి కనీసం ఒక్కరి చొప్పున, అలాగే వాకర్స్ క్లబ్, సిటీ క్లబ్ సభ్యులు, ఉద్యోగ సంఘాలు, పట్టణ ప్రజల భాగస్వామ్యంతో రక్తాన్ని సేకరిస్తామని వెల్లడించారు. జూలైలో కళాశాలలు తిరిగి ప్రారంభమయ్యాక మెగా రక్తదాన శిబిరాలు నిర్వహించి మరో 500 నుంచి 600 బ్యాగుల రక్తాన్ని సేకరించి నిల్వలను పెంచేలా ఆయన కార్యాచరణ సిద్ధం చేశారు. రక్తాన్ని కృత్రిమంగా ఉత్పత్తి చేయలేమని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకొస్తేనే ఆపదలో ఉన్న ప్రాణాలను నిలబెట్టగలమని స్పీకర్ ఉద్ఘాటించారు. ఈ సున్నితమైన అంశంపై కేవలం విమర్శలు చేయడం మాని, ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహకరించాలని కోరారు. ప్రాణదానం కంటే గొప్ప దానం మరొకటి లేదని, వైద్య సేవలకు సంబంధించిన ఈ సమస్యను ఎవరూ రాజకీయం చేయవద్దని స్పష్టం చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి పౌరుడితో పాటు, పత్రికా ప్రతినిధులు సైతం ముందుకొచ్చి రక్తదానం చేయాలని అయ్యన్నపాత్రుడు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వివి రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఎంపీడీవో, అనకాపల్లి జిల్లా పార్టీ అధ్యక్షులు తాతయ్య బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీ నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, వాకర్స్ క్లబ్, సిటీ క్లబ్, ఎన్జీవోఎస్, వైద్యాధికారులు సూపరింటెండెంట్ సుధా శారద, డాక్టర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

పి4 స్ఫూర్తితో ఆర్థికసాయం

విజయనగరం, మే 20 (మనసులో మాట) :రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పి4 విధానాన్ని స్ఫూర్తిగా తీసుకొని తెర్లాంకు చెందిన పి.గణపతి, అనారోగ్యంతో బాధపడుతున్న విజ్జి స్టేడియం వాచ్ మెన్ భార్య రాజేశ్వరికి ఆర్థిక సహాయంగా రూ. 25 వేల చెక్కును శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా గణపతిని ఎమ్మెల్యే అభినందించారు.

మండుతున్న ఎండలకు దాహార్తిని తీర్చే స్వచ్ఛంద చలివేంద్రాలు

ఎలమంచిలి టౌన్, మే20, మనసులో మాట, , గత వారం రోజుల నుండి విపరీతమైన ఎండలు, ఉక్కపోత తో అల్లాడుతున్న జనాలకు స్వచ్ఛందంగా ఏర్పాటుచేసిన చల్లని మజ్జిగ, చల్లనిమంచినీటి చలివేంద్రాలు ఆపన్న హస్తంగా ఆదుకుని దాహార్తిని తీరుస్తున్నాయి. బస్టాండ్ సమీపంలో న్యూలైఫ్ చిల్డ్రన్ సంస్థ వారు, హరిజన పేట రామాలయం వద్ద తులసి చలివేంద్ర, కాలేజీ జంక్షన్ వద్ద జనసేన పార్టీ వారి చలివేంద్రం, మున్సిపల్ కార్యాలయం వద్ద మునిసిపాలిటీ వారి చలివేంద్రాలు ప్రజలకు దాహార్తిని తీర్చే కేంద్రాలుగా వెలిశాయి.

పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై ఆటో కార్మికుల నిరసన

గంట్యాడ, మే 20 (మనసులో మాట) : పెట్రోల్ డీజిల్ ధరల పెంపుదలను నిరసిస్తూ, బుధవారం గంట్యాడ మండలం కొండ తామరపల్లి జంక్షన్లో ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆటో కార్మికులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆటోలకు తాళ్లు కట్టి లాక్కుంటూ నిరసన తెలియజేస్తూ పలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఏఐటియూ సి జిల్లా కౌన్సిల్ సభ్యులు పురం అప్పారావు మాట్లాడుతూ, పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగేటి సంతోష్, ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు సిహెచ్ వెంకటరమణ, ఉపాధ్యక్షులు అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

అనకాపల్లి ఆర్టీసీ హెవీ డ్రైవింగ్ డ్రైవర్ లకు ఫైర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం

- అనకాపల్లి ఫైర్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మణరావు

అనకాపల్లి ప్రతినిధి, మే 20 (మనసు లో మాట): అనకాపల్లి ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్ లో శిక్షణ పొందుచున్న హెవీ డ్రైవింగ్ డ్రైవర్లు కు ఫైర్ సేఫ్టీ పై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అనకాపల్లి ఫైర్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మణరావు మాట్లాడుతూ బస్ లలో తరచూ జరిగే అగ్ని ప్రమదాల పైన, వాటిని నివారించే మార్గాల పైన అవగాహన కల్పించారు. ఈ మధ్య తరచూ ఏసి స్లీపర్ బస్స్ లలో జరుగుచున్న అగ్నిప్రమాదాల కారణంగా చనిపోతున్న ప్రయాణీకుల ప్రాణాలను ఎలా కాపాడుకోవాలో అనే విషయాలు పై డెమో ద్వారా వివరణ ఇచ్చారు. గ్యారేజ్ అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ అశ్విని, డ్రైవింగ్ స్కూల్ ఇన్స్ట్రక్టర్ జి.వి రమణ, డ్రైవింగ్ స్కూల్ అసిస్టెంట్ ఏ.వి.బాపు నాయుడు, ట్రైనీ డ్రైవర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం - మహిళల భద్రతే లక్ష్యంగా..

- కంచరపాలెం, ఎయిర్ పోర్ట్ ట్రాఫిక్, క్రైమ్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన డిజిపీ హరీష్ కుమార్ గుప్తా..

విశాఖపట్నం, మనసులోమాట, మే 20: ప్రజా సమస్యల పరిష్కారం, ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు యాక్సిడెంట్ల నివారణ, మహిళల భద్రతే లక్ష్యంగా పోలీసు వ్యవస్థ పనిచేస్తుందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా అన్నారు. నగరంలోని మర్రిపాలెం పాస్పోర్ట్ ఆఫీస్ వెనుక వైపు నూతనంగా నిర్మించిన కంచరపాలెం, ఎయిర్ పోర్ట్ ట్రాఫిక్, క్రైమ్ పోలీస్ స్టేషన్లను మంగళవారం సాయంత్రం ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని విధాల చేరువగా ఉండేందుకు కంచరపాలెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎయిర్పోర్ట్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఎయిర్పోర్ట్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ఒకే భవనంలో ఏర్పాటు చేశామని తెలిపారు. హైవే పక్కన పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయడం వలన అన్ని విధాల ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. అలాగే ట్రాఫిక్ నియంత్రణకు అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగిస్తామని, విశాఖ ట్రాఫిక్ వింగ్ కోసం స్పెషల్ ప్రత్యేక ఐపీఎస్ అధికారిని నియమిస్తామని ప్రకటించారు. రానున్న రోజు ల్లో ఈ భవనంలోనే సైబర్ క్రైమ్ స్టేషన్ను ప్రారంభించనున్నట్టు వెల్లడించారు. కోస్టల్ సెక్యూరిటీని బలోపేతం చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, అందులో భాగంగా కోస్టల్ సెక్యూరిటీ హెడ్ క్వార్టర్ నూతన కార్యాలయ భవనాన్ని కూడా ప్రారంభించామన్నారు. కోస్టల్ ప్రాంతంలో 21 పోలీసుస్టేషన్ లు ఉన్నాయని, ముఖ్యంగా మహిళల భద్రతకు మరింత ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. మహిళలు సమస్య వచ్చినప్పుడు ధైర్యంగా మెలగాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్, సీనియర్ పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర వైద్య సేవలపై ఎస్సీటీపీసీ పోలీస్ శిక్షణార్థులకు ప్రత్యేక శిక్షణ

విజయనగరం, మే 20 (మనసులో మాట) : స్థానిక ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్పెషల్ పోలీస్ కమాండెంట్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న 191 మంది ఎస్.సి.టి.పి.సి (స్టైపెండరీ కేడెట్ ట్రైనీ పోలీస్ కానిస్టేబుల్) శిక్షణార్థులకు నాలుగు రోజుల పాటు అత్యవసర వైద్య సేవలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించినట్లు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. బి. దేవి మాధవి తెలిపారు. పోలీస్ సిబ్బంది విధుల నిర్వహణలో ప్రమాదాలు, గుండెపోటు, మునిగిపోవడం, శ్వాస ఆడకపోవడం వంటి అత్యవసర పరిస్థితులు ఎదురయ్యే అవకాశం ఉన్నందున, అలాంటి సందర్భాలలో తక్షణ వైద్య సహాయం అందించగల నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బేసిక్ లైఫ్ సపోర్ట్, అత్యవసర చికిత్స విధానాలు, గాయపడిన వ్యక్తులకు ప్రాథమిక చికిత్స అందించే పద్ధతులు, గుండెపోటు వచ్చినప్పుడు చేపట్టాల్సిన చర్యలు, శ్వాస ఆడకపోతే చేయవలసిన సహాయక చర్యలపై శిక్షణ అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన వైద్య బృందం ఆధ్వర్యంలో డమ్మీ మానికిన్స్ సహాయంతో ప్రాక్టికల్ శిక్షణ నిర్వహించినట్లు పేర్కొన్నారు. పోలీస్ శిక్షణార్థులు అత్యంత ఆసక్తి కనబరిచారని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించేందుకు ఈ శిక్షణ ఉపయోగపడుతుందని ప్రిన్సిపల్ డా. బి. దేవి మాధవి పేర్కొన్నారు.

విశాఖ బార్ అసోసియేషన్ లో రీకౌంటింగ్..

సక్రమంగా నిర్వహించాలని కోరుతున్న న్యాయవాదులు..

విశాఖపట్నం, మనసులోమాట, మే 20: బార్ అసోసియేషన్ లో ఏప్రిల్ 24 న న్యాయవాద ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఎన్నికల ఫలితాల్లో తమకు అన్యాయం జరిగిందంటూ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ కోటాలో పోటీ చేసిన శివప్రసాద్, జూనియర్ ఎగ్జిక్యూటివ్ కోటాలో పోటీ చేసిన పి భాను ప్రకాష్ ఇద్దరూ తమకు న్యాయం చేయాలని మళ్లీ రీకౌంటింగ్ జరపాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ కి విజ్ఞప్తి చేయడం విధితమే. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నమ్మి సన్యాసిరావు ఆధ్వర్యంలో రీకౌంటింగ్ ప్రక్రియను జరపమని ఆదేశించిన సంగతి తెలిసిందే. రీ కౌంటింగ్ లో జూనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పి భాను ప్రకాష్, తన సమీప అభ్యర్థి బోడాల అజయ్ కుమార్ (గెలుపు ప్రకటించిన అభ్యర్థి) పై స్వల్ప ఆదిత్యంతో గెలుపొందారు. అయితే విశాఖ బార్ అసోసియేషన్ లో గత సంవత్సరం కూడా ఇలాగే ఎన్నికల ఫలితాలపై ఒక అభ్యర్థి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ని ఆశ్రయించి రీ కౌంటింగ్ లో విజయం సాధించారు. మొదట కౌంటింగ్ లో భాను ప్రకాష్ కు 590 ఓట్లు, బోడాల అజయ్ కుమార్ కు 594 ఓట్లు ప్రకటించగా తరువాత రీకౌంటింగ్ ప్రాసెస్లో భాను ప్రకాష్ కు 607 ఓట్లు వచ్చాయి. వీరిద్దరే కాక అభ్యర్థులు ఓట్లలో కూడా తేడాలు ఉన్నాయి. ప్రజాస్వామ్యంలో ఒక ఓటు కూడా విలువైనదే, అలాంటప్పుడు ప్రజాస్వామ్య వ్యవస్థను కాపాడవలసిన న్యాయవాదుల ఎన్నికలలోనే ఇలా జరగడం విచారకరమని, కమిటీల వైఫల్యాన్ని ఎండ కడుతున్నారు. తరచుగా రీకౌంటింగ్ ప్రాసెస్ లో గెలిచిన అభ్యర్థులు ఓడడం, ఓడిన అభ్యర్థులు గెలవడం వెనుక రాజకీయం ఉందని లేకుంటే మొదటిసారి కౌంటింగ్ ఫలితాలు ఎలా తారుమారవుతాయని, కమిటీ ఈ విషయంపై సీరియస్ గా ఆలోచించి, ఎలాంటి తప్పులు జరగకుండా చూడాలని న్యాయవాదులు కోరుతున్నారు. విశాఖ బార్ అసోసియేషన్ లో కుల రాజకీయాలు, గ్యాంగ్ పాలిటిక్స్ ఎక్కువయ్యాయని పరోక్షంగా ఈ కుల రాజకీయాలే బార్ అసోసియేషన్ ని శాసిస్తున్నాయని వారంటున్నారు. కులమత రాజకీయాలకు అతీతంగా ఉండి, ధర్మానికి కట్టుబడి ఉండవలసిన న్యాయవాదుల అసోసియేషన్లో ఈ కుల రాజకీయాల పెత్తనం తగదని, కమిటీ ఇలాంటి వాటిపై జాగ్రత్త వహించాలని, ఈ గొడవలు సొసైటీలోకి వెళ్తే న్యాయవాదుల పట్ల ఉన్న గౌరవం పోతుందని వారంతా అభిప్రాయపడుతున్నారు.

స్వచ్ఛపథంతో రహదారులు శుభ్రం

కోటవురట్ల (మనసులో మాట)మే20: రహదారుల శుభ్రతకు ప్రభుత్వం స్వచ్ఛ పదం కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు నర్సీపట్నం డీ.ఎల్.పీ.ఓ. కొండలరావు తెలిపారు. బుధవారం కోటవురట్ల మండలం ఎండపల్లి వద్ద నిర్వహించిన స్వచ్ఛపథం కార్యక్రమంలో పాల్గొన్నారు. రహదారులను పరిశుభ్రం చేయడంతో పాటు రహదారుల ఇరువైపులా శుభ్రం చేయాలన్నారు ఎక్కడా చెత్తకుప్పలు కనిపించకుండా గ్రామ కార్యదర్శులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని అధికారులు సిబ్బంది విజయవంతం చేయాలన్నారు ప్రజలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలన్నారు ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు పరిశుభ్రతతోనే ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందన్నారు. తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గ్రామస్థాయి అధికారులు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. డిప్యూటీ ఎంపీడీవో కూర్మారావు, పంచాయతీ కార్యదర్శి రఘురాం పాల్గొన్నారు.

అభయ్ యాప్ పనిచేయకపోవడంతో కేజీహెచ్ వద్ద రోగుల ఇక్కట్లు

విశాఖపట్నం, మనసులోమాట, మే 20: కేజీహెచ్ లోని ఓపి కౌంటర్ వద్దకు వెళ్లడానికి ఉపయోగించే అభయ్ యాప్ సరిగా పని చేయకపోవడంతో బుధవారం కేజీహెచ్ వద్ద రోగులు ఇక్కట్లు పడ్డారు. రోగులకు సత్వరమే వైద్య సేవలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అభయ్ యాప్ ను అందుబాటులోకి తీసుకొచ్చిన విషయం తెలిసిందే. దీని ద్వారా కేజీహెచ్ కు వెళ్లే రోగి స్కాన్ చేసుకొని ఓపి నెంబర్ నమోదు చేసుకోవచ్చు. సదరు రోగి, కౌంటర్లో వేసిన నెంబర్ ద్వారా సంబంధిత వార్డులోని విభాగానికి వెళ్లి వైద్య సేవలను పొందవచ్చు. సాధారణంగా సోమవారం, బుధవారం రోజుల్లో ఎక్కువమంది పేషెంట్లు కేజీహెచ్ కు వస్తూ ఉంటారు. ఈ నేపథ్యంలో

అభయ్ యాప్ సరిగా పనిచేయకపోవడంతో మాన్యువల్ గా కే.జి.హెచ్ ఓ పీ కౌంటర్లో నమోదు చేసుకొని రోగులను ఆయా వైద్య విభాగాలకు పంపించారు. అయితే అభయ్ యాప్ పనిచేయకపోవడంతో సర్వర్ సమస్య నెలకొనడంతో ఓపి కౌంటర్ వద్ద సుమారు గంటన్నర సేపు లైన్లో రోగులు అగచాట్లు పడ్డారు. దీంతో 'ఇన్ పేషెంట్ కేస్ షీట్స్ కౌంటర్' లైను ఓపి కౌంటర్ నుండి బయట వరకు వచ్చింది. లైన్లో రోగుల రద్దీని నియంత్రించడానికి రెండో కౌంటర్ ను సిబ్బంది తెరవకపోవడంతో పేషెంట్లు కేజీహెచ్ నిర్వహకులపై మండిపడ్డారు. ఈ తరుణంలో కొద్ది గంటల తర్వాత అభయ్ యాప్ పనిచేయడంతో రోగులు, కేజీహెచ్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

మహిళల ఆర్థిక సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

నర్సీపట్నంలో 'తృప్తి క్యాంటీన్' ప్రారంభించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం ,మే 20 (మనసులో మాట).. నర్సీపట్నం ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన 'తృప్తి క్యాంటీన్'ను బుధవారం రాష్ట్ర శాసనసభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు , ఆయన సతీమణి పద్మావతి లాంఛనంగా ప్రారంభించారు. రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం క్యాంటీన్ పరిసరాలను వారు స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్పీకర్ మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం మహిళల ఆర్థిక సాధికారతే లక్ష్యంగా వినూత్న ఉపాధి అవకాశాలు కల్పిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 3,000 మంది డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించేలా 750 తృప్తి క్యాంటీన్లను ప్రభుత్వం మంజూరు చేసిందని, మహిళలు కేవలం గృహిణులుగానే కాకుండా వ్యాపారవేత్తలుగా ఎదిగి పది మందికి ఉపాధి కల్పించాలని ఆయన ఆకాంక్షించారు.

మెప్మా ఆధ్వర్యంలో నర్సీపట్నం పురపాలక సంఘంలో ఏర్పాటైన ఈ ఫుడ్ కోర్ట్ కు ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు రూ. 13.75 లక్షల ఆర్థిక సాయం అందించిందని స్పీకర్ వివరించారు. అనకాపల్లి జిల్లాలో తొలి క్యాంటీన్‌గా ఎంపికైన దీనిని శ్రీలక్ష్మి ఎస్ఎల్ఎఫ్ సభ్యురాలు ఎన్. రహీనా భాను నిర్వహిస్తారని, ఇక్కడ నాణ్యమైన టిఫిన్స్, వెజ్, నాన్ వెజ్ భోజనం అందుబాటు ధరల్లో లభిస్తాయని పేర్కొన్నారు. ఈ క్యాంటీన్ విజయవంతమైతే మున్సిపాలిటీ పరిధిలో మరిన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వివి రమణ, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు మేనేజర్ నాగరాజు, మెప్మా డీపీఎంయూ టీఈ సందీప్, డీఆర్పీ రాజశేఖర్, మార్కెట్ చైర్మన్ గవిరెడ్డి రమణ, టిడిపి పార్టీ పట్టణ అధ్యక్షులు చింతకాయల రాజేష్, స్థానిక నాయకులు బంగారు రాజు, రుత్తల కృష్ణ, క్యాంటీన్ రాజు, మధు, చింటూ, శ్రీకాంత్,లాలం మురళి, పైలా రమణ, మార్కెట్ రాజా, రాజ్ కుమార్, మెప్మా సిబ్బంది, ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఎక్కువ మంది పిల్లలు కనడం ద్వారా సంపద సృష్టి జరగదు : కేసిలి

విజయనగరం, మే 20 (మనసులో మాట) : రాష్ట్రంలో ఎక్కువ మంది పిల్లలు కనడం ద్వారా ఎక్కువ సంపద సృష్టి అనే ఆలోచన విధానం కరెక్ట్ కాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ పూర్వ ఛైర్ పర్సన్ కేసలి అప్పారావు ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు బిడ్డకు జన్మనివ్వడం అంటే మరొక పునర్జన్మగా భావిస్తారు. ఈ పరిస్థితుల్లో మహిళలు గర్భం దాల్చిన దగ్గర నుండి బిడ్డకు జన్మనిచ్చిన వరుకు అనేక రకాలుగా అనగా ఆర్థిక, ఆరోగ్య, కుటుంబ సమస్యలతో పాటు ఈ బిడ్డ జన్మ కోసం నవమాషాలు మోసి సుమారుగా 50 వేల రూపాయిల వరకు ఖర్చు చేసి, వ్యయప్రయాసాలతో సతమత అవుతున్నారని పేర్కొన్నారు. అప్పుడప్పుడు మాతా, శిశు మరణాలు కూడా సంభావిస్తున్నాయని తెలిపారు. కొంతమంది పసిబిడ్డలు రక్తహీనత, పౌష్టిక ఆహారలోపంతో మృత్యువాత పడిన సంఘటనలు కూడా ఉన్నాయని పేర్కొన్నారు. బాలలు విషయానికి వస్తే కొంత మంది బాలలు కొన్ని ప్రత్యేక పరిస్థితులు కారణంగా తల్లి దండ్రులకు, కుటుంబాలకు దూరమై వారి రక్షణ, సంరక్షణకు దూరమై శిశు గృహాల్లో, శిశు సంరక్షణ కేంద్రాల్లో ఉండడం, కొంతమంది బాలలు, రైల్వే, బస్ స్టేషన్లో,వీధుల్లో భిక్షాటన చేసుకుంటూ, బాల కార్మికులుగా మారుతూ, డ్రాప్ అవుట్ లుగా మిగిలి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రాష్ట్రం లో సుమారుగా 500 శిశు సంరక్షణ కేంద్రాల్లో బాలురు, బాలికలు పునరావాసం పొందుతున్నారని, కొంత మంది తల్లిదండ్రులు ఆర్థిక సామాజిక పరిస్థితుల దృష్ట్యా తమ పిల్లలును వేరొకరికి ఇవ్వడం, అమ్మివేయడం, తమతో పాటు ఆత్మహత్య చేసికొని చంపి వేయడం కొన్ని చోట్ల జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం 18-30 సంవత్సరాల మధ్య యువత వారి విద్యాభ్యాసం పూర్తి చేసికొని, నైపుణ్యం గల శిక్షణలు తీసుకొని ఉద్యోగ, స్వయం ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ప్రస్తుత యువతకు విద్యా, ఉపాధి, ఆరోగ్యం, వ్యవసాయం మొదలగు మౌలిక సదుపాయాలు వంటి వాటిని పూర్తి స్థాయిలో కల్పించినట్లు అయితే రాష్ట్రం అన్ని రంగాల్లో రాణించగలదని పేర్కొన్నారు.

ఆన్లైన్ లో మెడికల్ మందుల విక్రయాలు ఆపివేయాలి..

- ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్

విశాఖపట్నం, మనసులోమాట, మే 20: ఆన్లైన్ లో మెడికల్ మందుల విక్రయాలు ఆపివేయాలని ఆంధ్రప్రదేశ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ డిమాండ్ చేసింది. ఈ మేరకు బుధవారం నగరంలోని యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ మాట్లాడుతూ నేడు దేశవ్యాప్తంగా మందుల దుకాణాలు, హోల్ సేల్ దుకాణాలు సమ్మె చేస్తున్నాయని సమ్మెకు యూనియన్ మద్దతు తెలియజేస్తుంది అన్నారు. ఆన్లైన్లో మెడికల్ అమ్మకాలను తప్పనిసరిగా ఆపాలని గతంలో దీని మీద కోర్టుకి వెళ్లగా, కోర్టు కూడా ఆన్లైన్ విక్రయాలు ఆపాలని తీర్పు ఇచ్చిందని గుర్తు చేశారు. జిల్లా కార్యదర్శి సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఆన్లైన్ లో మెడికల్ మందులు విక్రయాలు పెరిగిపోయాయని ఫలితంగా కల్తీ, నకిలీ నాసిరకం మందులు దేశంలో ఎక్కువ అవుతున్నాయని, దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఆందోళన వ్యక్తం చేసిందని తెలిపారు. అలాగే ఆన్లైన్లో మందులు అమ్మకాల ద్వారా సొంత వైద్యం చేసుకుని వికటించే కేసులు కూడా ఉన్నాయన్నారు. మెడిసిన్ అనేది డాక్టర్ పర్యవేక్షణలో మాత్రమే జరగాలని, ఆన్లైన్ మెడిసిన్ ద్వారా రోగులు ట్రీట్మెంట్ చేసుకోవడం ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కళ్యాణ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి చంద్రమౌళి మాట్లాడుతూ ఇటువంటి పరిస్థితుల నుంచి ప్రజలను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వానిదే కాబట్టి, ఆన్లైన్లో మెడికల్ అమ్మ కాలనీ పూర్తిగా నిషేధించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి డి స్రవంత్ కూడా పాల్గొన్నారు.

మోడల్ పోలీస్ స్టేషన్ భవనాల ప్రారంభోత్సవం ఎప్పుడో

- కోట్లాది రూపాయల వ్యయం... - ఆత్యాధునిక టెక్నాలజీతో పోలీస్ స్టేషన్ భవనాలు..

- సర్వాంగ సుందరంగా మోడల్ పోలీస్ స్టేషన్ - పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులు పూర్తయి సుమారు మూడేళ్లు

పలాస మే 20 మనసులో మాట. కోట్లాది రూపాయల వ్యయంతో మందస మోడల్ పోలీస్ స్టేషన్. సర్వంగ సుందరంగా అత్యధునిక టెక్నాలజీతో భవనాలను నిర్మించారు. భవనాలు అలంకారప్రాయంగా, నిరుపయోగంగా దర్శనం ఇస్తున్నాయి. మోడల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణాలు కోసం కోట్లది రూపాయలు వ్యయం చేసి నిర్మించినప్పటికి మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం నోచుకోకపోవడం ఆంతర్యం ఏమిటో. మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు అత్యాధునిక అన్ని హంగులతో భవన నిర్మాణాలు పూర్తి అయ్యి సుమారు మూడేళ్లు పూర్తి అవుతున్నప్పటికి భవనాలు ప్రారంభోత్సవానికి ఇంతవరకు నోచుకోవడం పట్ల ప్రజల్లో చర్చనీయాంశం గా మారింది.గత వైసిపి ప్రభుత్వం పాలనలో మోడల్ పోలీస్ స్టేషన్ కోసం నిధులు మంజూరు అయ్యాయి. భవనాలు నిర్మాణం పనులు కూడా పూర్తయ్యాయి. మోడల్ పోలీస్ స్టేషన్ను భవనాలు ఎందుకు ప్రారంభించకుండా గాలికి వదిలేసారో అంతు పట్టని రహస్యం.మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. మోడల్ పోలీస్ స్టేషన్ నూతన భవనాలు ప్రారంభోత్సవానికి ప్రభుత్వము ప్రజాప్రతినిధులు, అధికారులు ఆలస్యం ఎందుకు చేస్తున్నారని చొరవ చూపడం లేదని ప్రజలు అంటున్నారు.మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం కోసం గతం నుంచి వాయిదాలు వాయిదాలే పడుతూనే ఉన్నాయి. మందస మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలను గతంలో ఉన్నతాధికారులు సందర్శించి పరిశీలించారు.ఇప్పటికైనా రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధి కారులు స్పందించి, అత్యాధునిక మోడల్ పోలీస్ స్టేషన్ భవనాలు ప్రారంభోత్సవం కోసం తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నల్లమట్టిపాలెంలో దాహం కేకలు - త్రాగునీటి కోసం ఖాళీ బిందెలతో నిరసన

నక్కపల్లి, మే 20 (మనసులో మాట) : మండలంలోని బుచ్చిరాజుపేట శివారు నల్లమట్టిపాలెంలో త్రాగునీరు లేక దాహం కేకలు వేస్తున్నారు. త్రాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు సీసీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అప్పలరాజు ఆధ్వర్యంలో గ్రామంలో బుధవారం ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం తమ సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సంధర్భంగా అప్పలరాజు, ఎస్సీ కాలనీ మహిళలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిలో మంచినీరు లేక ఎస్సీ కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ప్రస్తుతం కాలనీకి నెలకు కేవలం ఒకటి లేదా రెండు రోజులు మాత్రమే కొళాయిలు ద్వారా మంచినీళ్లు వస్తున్నాయని ఆ నీటినే దాచుకుని దాహార్తిని తీర్చుకోవలసి వస్తుందని కాలనీ వాసులు వాపోయారు. గత ఏడాది వేసవిలో కూడా ఇదే తరహాలో ఆందోళన వ్యక్తం చేస్తే జలజీవన్ మిషన్ ద్వారా మంచినీళ్లు అందిస్తామని నమ్మబలికి పైపులు కూడా తెచ్చి నిర్మాణం చేపట్టేలోపు తిరిగి వాటిని గ్రామీణ నీటిపారుదల శాఖ సిబ్బంది తీసుకు వెళ్లిపోయారని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే మంచినీటి సరఫరా చేయడంతో పాటు శాశ్వతంగా త్రాగునీటి సమస్యను పరిష్కరించాలని లేని పక్షంలో ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో సీపీఎం నాయకులు ఎం. మహేష్‌బాబు, కె. దేముళ్లు, టి. అప్పలరాజు, ఎస్. నాగేశ్వరరావు, ఎం. అప్పారావు, ఎన్. చిలకమ్మ, ఎన్. సూర్యకాంతం, ఎం. సన్యాసమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు కంటే ఎక్కువ పిల్లలను కనాలి

-అనకాపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎం.హైమావతి

బుచ్చియ్యపేట, మే 20 (మనసు లో మాట): మండలంలోని తురకలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఎం.హైమావతి గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో జరుగుతున్న ఈ హెచ్ ఆర్ నమోదు, అభా ఐడి సృష్టి, హీట్‌వేవ్స్ నేపథ్యంలో తీసుకుంటున్న జాగ్రత్తలు గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను, మందుల విభాగం, ప్రయోగశాల పరీక్షలు, అందుబాటులో ఉన్న రియాజెంట్లను పరిశీలించారు. అదేవిధంగా ఆసుపత్రిలో జరిగిన ప్రసవాన్ని సందర్శించి బాలింతలతో మాట్లాడి చిన్న కుటుంబం కాకుండా ముగ్గురు పిల్లలు అంతకంటే ఎక్కువ పిల్లల యొక్క ప్రాముఖ్యతను అనగా యువత దేశానికి ఎంత ఆదర్శమో ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలమేరకు వివరించారు. గర్భిణీ స్త్రీల నమోదు, చిన్నారుల నమోదు కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. గర్భాశయ క్యాన్సర్ నివారణకు 14 సంవత్సరాల బాలికలకు హెచ్ పి వి వ్యాక్సిన్ అవసరాన్ని వివరించారు. అనంతరం పంగిడిలో నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న అభా ఐడి క్రియేషన్, రోగులకు అందుతున్న వైద్య సేవలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డా. సంధ్యారాణి, డా. సునీల్ మాధవ్, సీసీ లక్ష్మీనారాయణ, కేవీ రాజశేఖర్, సీహెచ్ రమణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న విద్యుత్ స్తంభం

- భయాందోళనలో గ్రామస్థులు

కొయ్యూరు, మే 20 (మనసులో మాట): మండలంలోని నల్లగొండ పంచాయితీ, గ్రామంలో ఓ విద్యుత్ స్తంభం తీవ్ర శిథిలావస్థకు చేరి ఏ క్షణమైనా కూలిపోయే ప్రమాదకర స్థితిలో ఉంది. గ్రామానికి చెందిన గదుతూరి లక్ష్మీ ఇంటి వద్ద ఉన్న ఈ విద్యుత్ స్తంభం వంగిపోయి ఉంది.ఇళ్ల మధ్యలోనే ఈ స్తంభం ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఆ ప్రాంతంలో తిరగడానికి జంకుతున్నారు. ఏదైనా అపశ్రుతి జరగకముందే విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించి, ఆ శిథిల స్తంభం స్థానంలో నూతన విద్యుత్ స్తంభాన్ని ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు

కార్ల కంపెనీ ఎకౌంటు మేనేజర్ అదృశ్యం...

విశాఖపట్నం, మనసులోమాట, మే 20: నగరంలోని కార్ల కంపెనీలో అకౌంట్ మేనేజర్ గా పనిచేస్తున్న వ్యక్తి అదృశ్యం అయినట్టు కంచరపాలెం పోలీసులకు ఫిర్యాదు అందింది. ఈ మేరకు బుధవారం పోలీసులు అందించిన వివరాల మేరకు, పెందుర్తి, సుజాతనగర్ లో నివాసం ఉంటున్న పసిగడుగుల సాయి సురేష్ (37) కొంతకాలంగా ఇండస్ట్రియల్ ఇస్టేట్ లోని ఓ కార్ల కంపెనీలో అకౌంట్ మేనేజర్ గా పనిచేస్తున్నాడు. ఈ నెల 15న ఆఫీసుకు చేరుకొని మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బయటికి వెళ్లి సాయి సురేష్ అదృశమయ్యాడు. ఇంటికి కూడా చేరకపోవడంతో కుటుంబ సభ్యులు అతని కోసం వెతికిన ఫలితం లేకుండా పోయింది. దీంతో సాయి సురేష్ కనిపించడం లేదని భార్య షామిలి స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీఐ కే రవికుమార్ ఆధ్వర్యంలో కంచరపాలెం ఏఎస్ఐ ఎం రవిచంద్రరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెదగొలుగొండపేటలో మూతపడిన పాఠశాల పున:ప్రారంభించాలి

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు జనసేన నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి సూర్యచంద్ర వినతి

నాతవరం, మే 20(మనసులో మాట) అనకాపల్లి జిల్లా నర్సీపట్నం నియోజకవర్గంలోని నాతవరం మండలం పెదగొలుగొండపేట గ్రామంలో మూతపడిన ప్రభుత్వ పాఠశాలను తిరిగి ప్రారంభించాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కు వినతిపత్రం అందజేశారు. బుధవారం ఉండవల్లిలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల పునరుద్ధరణపై ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ 1961లో స్థాపించబడిన ఈ పాఠశాలలో చదివిన అనేక మంది ఇంజనీర్లు, వైద్యులు, అధికారులు, రాజకీయ నాయకులుగా ఎదిగారని తెలిపారు. అయితే విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందన్న కారణంతో 2023లో పాఠశాలను మూసివేయడం బాధాకరమన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పాఠశాలను తిరిగి ప్రారంభించి అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ విద్యాసంవత్సరంలోనే పాఠశాల పునఃప్రారంభానికి జిల్లా అధికారులకు ప్రత్యేక ఆదేశాలు ఇవ్వాలని మంత్రి లోకేష్‌ను విజ్ఞప్తి చేశారు. దీనిపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించినట్లు సూర్యచంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు అల్లాడ సురేష్, పంచాడ హరినాథ్ పాల్గొన్నారు.

రైతాంగ సమస్యలు పరిష్కారానికై రైతు సంఘం

జిల్లా మహాసభను జయప్రదం చేయండి

అచ్చుతాపురం మే 20 మనసులో మాట. రైతు సంఘం తొమ్మిదవ జిల్లా మహాసభ మే 23వ తేదీ మునగపాక రాధాకృష్ణ ఏసీ కళ్యాణ మండపంలో శనివారం ఉదయం 10 గంటలకు మహాసభ ప్రారంభమవుతాయని సిఐటియు మండల కన్వీనర్ కూండ్రపు సోము నాయుడు ఈ మహాసభలో రైతు సమస్యలపై రైతుల పండించే పంటలకు గిట్టుబాటు ధరలు ఎరువులు ధరలు తగ్గించాలని అవసరమైన ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ 20000 రూపాయలు ఇవ్వాలని భూనిర్వాసితులు 2013 చట్ట ప్రకారం న్యాయం చేయాలని తదితర సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తారు కావున ఈ సభలో అచ్యుతాపురం లో ఉన్న రైతులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో తోట వెంకటేష్ మైలపల్లి రమణ నడుపూరు సోంబాబు కొల్లి రాము కూండ్రపు సన్యాసిరావు కూండ్రపు సన్నిబాబు కూండ్రపు అప్పారావు తట్ట అప్పారావు లాలం రాము ధర్మ రెడ్డి సత్యనారాయణ పిల్లా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు

మత్స్యకారుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

- ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్

అచ్యుతాపురం మే 20 మనసులో మాట. అనకాపల్లి జిల్లా ఎలమంచిలి నియోజకవర్గం అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామం కొండపాలెంలో మార్కెట్ యార్డ్ ను అధికారులతో కలిసి పరిశీంచిన నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మత్స్యకారులకు వీలుగా ఉండేటట్లు,ఉమ్మడి విశాఖ జిల్లా వ్యాప్తంగా ప్రతీ ఒక్కరూ వచ్చి, ఇక్కడే కొనుగోలు చేసేటట్టు విశాలవంతంగా అన్ని వసతులు మార్కెట్ యార్డుని నిర్మించాలని అధికారులకు సూచించారు.అనంతరం మ్యాప్ ను కూడా పరిశీలించి, పార్కింగ్,డ్రైనేజీ విభాగం అంతా కూడా భవిష్యత్ లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేటట్లు చూస్తూ, నిర్మాణం అయ్యే వరకు అధికారులు దగ్గరుండి పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు. కూటమి నాకూటమి పాల్గొన్నారు.

చీపురుపల్లిలో ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు వేడుకలు...

చీపురుపల్లి మే 20 (మనసులో మాట) సినీ నటుడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు బుధవారం నాడు అభిమానుల మధ్య ఘనంగా వేడుకలకు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస నాయుడు ముఖ్య అతిథిగా హాజరై కేకు కటింగ్ జరిపారు. చీపురుపల్లి పట్టణం వంశీ విష్ణు సినిమాహాల్ దగ్గర యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు కోలాహలం మధ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తమ అభిమాన హీరో పుట్టినరోజు పురస్కరించుకొని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు వారు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం కూడా ఏర్పాటు చేసి పలువురు అభిమానులు రక్తదానం చేశారు.చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బెల్లాన త్రినాథ రావు, రేవల్ల సత్తిబాబు, గవిడి సురేష్, నాగచైతన్య,రాము , దన్నానసత్యం, రామ గురువులు, జమ్మూ వెంకటరమణ ,గోవిందా, హరి తదితరులు పాల్గొన్నారు.

50 కేజీల గంజాయిని పట్టించిన పోలీసు జాగిలం

విశాఖపట్నం, మనసులోమాట, మే 20: నగరంలో గంజాయి రవాణాకు అడ్డుకట్టవేసేందుకు పోలీసులు నార్కోటిక్ డాగ్ స్క్వాడ్ సేవలను వినియోగిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం సాయంత్రం పెందుర్తి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాలలో 50 కేజిల గంజాయి గల ఒక సూట్ కేసు మరియు నాలుగు బ్యాగ్లను పోలీసు జాగిలం లక్కీ గుర్తించింది. దీంతో పోలీసులు వాటిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను గుర్తించి, తదుపరి చర్యలకై పెందుర్తి పోలీసులకు అప్పగించారు. తనిఖీలు చేపట్టి గంజాయిని గుర్తించిన నార్కోటిక్ డాగ్, డాగ్ హాండ్లర్, తనిఖీలు నిర్వహించిన పోలీసు సిబ్బందిని సిపి ఈ సందర్భంగా అభినందించారు.

మూతపడిన మెడికల్ షాపులు

ఎస్. రాయవరం, మే 20,(మనసులో మాట): ఆన్ లైన్ మందుల అమ్మకాలను వ్యతిరేకిస్తూ ఎ ఒ ఓ సి డి ఇచ్చిన దేశవ్యాప్త బంద్ పిలుపుమేరకు ఎస్. రాయవరం మండలంలో అన్నిగ్రామాల్లో మందులుషాపులు బంద్ పాటించారు. మండలంలోని అడ్డురోడ్డు, ఎస్. రాయవరం, దార్లపూడి తదితరశగ్రామాల్లోని మందులుషదుకాణాలు స్వచ్ఛందంగా మూసివేసి నిరసన తెలియచేసారు. ప్రిస్క్రిప్షన్ వెరిఫికేషన్ లేకుండా ఆన్లైన్లో మందులు అమ్మతున్నారని, భారీడిస్కౌంట్లు ఇస్తూ మెడికల్ షాపులకు నష్టాలు తెస్తున్నారని దీనికి నిరసనగా బంద్ పాటించినట్లు మందుల షాపుల యాజమానులు తెలిపారు.

ఉపాధి శ్రామికులకు ప్లాస్టిక్ బేసిన్లు వితరణ

మూలపేట జనసేన పార్టీ అధ్యక్షుడు కాండ్రేగుల గాంధీ సొంత నిధులు తో

మునగపాక, మే 20, మనసులో మాట.. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాలు మేరకు మూలపేట పంచాయతీ శివారు గంగాదేవి పేట గ్రామంలో చెరువు పూడిక తీత పనిచేస్తున్న ఉపాధి మహిళా శ్రామికులకు మట్టి మోయడానికి, మూలపేట జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కాండ్రేగుల గాంధీ తన సొంత నిధులతో ప్లాస్టిక్ బేసిన్లు కొని ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ జనసేన పార్టీ నాయకులు కె వి ఏ నరసింహనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కాండ్రేగుల నాగేంద్ర , కొలుసు వెంకట అప్పారావు, దేవస్థానం చైర్మన్ వెంకట్రావు బాబ్జి, ఆడారి శంకర్రావు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్ తో చనిపోయిన సన్యాసమ్మ కుటుంబానికి రెండు లక్షలు సహాయం

మునగపాక, మే 20, మనసులో మాట.. మండలంలో మడక పాలెం గ్రామానికి చెందిన లగిశెట్టి సన్యాసమ్మ పొలంలో పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ శాఖ గురై ఇటీవల మరణించింది. ఆమె చూచుకొండ పిఎసిఎస్ లో క్రాప్ లోను వాడడం వల్ల ఆమెకు డిసిసిబి ద్వారా రెండు లక్షల రూపాయలు సహాయాన్ని కుటుంబ సభ్యులు లెగిసెట్టి సంజీవికి అందజేశారు. చూచుకొండ పిఎసిఎస్ పర్సన్ ఇన్చార్జ్ పెంటకోట నరసింగరావు చేతుల మీదుగా చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ ఆడారి వెంకటస్వామి నాయుడు, డైరెక్టర్లు పెంటకోట రఘు రామ్, కర్రి వెంక నాయుడు పాల్గొన్నారు.

అన్నదానానికి రూ 1లక్ష విరాళం అందించిన కొండబాబు



పాలకొండ, మే20,మనసులో మాట: దేవదాయ ధర్మదాయ శాఖ – పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండ నగర పంచాయితీ నందు వేంచేసియున్న శ్రీ కోటదుర్గ అమ్మవారి దేవస్థానము నకు పల్లా . కొండబాబు , విజయ నిర్మల వార్ల పెళ్లిరోజు సందర్భముగా దర్శనార్దం వచ్చి వారి అమ్మ నాన్న లు అయిన కీ,,శే,, శ్రీ పల్లా బాజ్జీ , సూరమ్మ దంపతుల జ్ఞాపకార్ధంగా వారి పేరు మీద దేవస్థానం నకు రూ,, 1,00,001.00 (అక్షరముల ఒక లక్ష ఒక రూపాయి)విరాళంఅందజేశారు.దేవస్థానం వద్ద అన్నప్రసాదం ట్రస్ట్ ఏర్పాటు చేసి దేవాలయం నకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించుటకు గాను విరాళంగా ప్రకటించియున్నారు . దేవస్థానం తరుపున వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసుకొనుచున్నామని ఆలయ ఈ. ఓ సూర్యనారాయణ తెలిపారు .

సదరు అన్నప్రసాదం ట్రస్ట్ ఏర్పాటు చేసి ట్రస్ట్ నిర్వహణకు గాను కనీసం రూ,, 20,00,000.00 దేవస్థానం వద్ద ఫిక్స్ డిపాజిట్ గా వేసి వాటి నుండి వచ్చే వడ్డీ తో మాత్రమే సదరు దేవాలయం నకు వచ్చే భక్తులకు అన్న ప్రసాదం అందించుటకు గాను దాతలు ఎవరైనా అమ్మవారి దేవాలయం నకు అన్నదానం ట్రస్ట్ నకు విరాళములు అందించి తగు రశీదు పొందవలసినదిగా కోరుకుంటున్నామని అన్నారు .

నేరేడు బంద ఆక్రమణ.... రైతులు ఆందోళన!

గజపతినగరం మే 20 తేదీ (మనసులో మాట): గత 15 సంవత్సరాల క్రితం ఓ వ్యక్తికి మండలంలో ఉన్న జిన్నాం గ్రామ రైతులు తమ భూములను అమ్మకాలు చేశారు. అయితే ఆ భూములకు మధ్యలో 45/11సర్వేనెంబర్ గల సుమారు 55 సెంట్లు విస్తీర్ణం కలిగిన నేరేడు బంధ ఉంది. దీనిపై కన్నేసిన ఆ కొనుగోలుదారుడు ప్రతి ఏడాది కొంత భాగం ఆక్రమణ చేసి చివరకు ఆ బంధ కింద ఉన్న రైతులకు వ్యవసాయ భూమికి నీరు ఇచ్చే ప్రసక్తే లేదని అంతేకాకుండా ఆ చెరువు నాదని దబాయిస్తూ ఏకంగా సీసీ కెమెరా పర్యవేక్షణలో బంద గర్భానికి 30 సెంట్లు మట్టి కప్పి కొబ్బరి చెట్లను నాటాడు, దీనితో బాధిత రైతులు ఆశ్చర్యానికి గురై గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్ ద్వారా నేరేడు బంద లో పేరుకుపోయిన పూడికలను, జంగిల్ ను తొలగించే విధంగా సంబంధిత అధికారులకు ఉపాధి పని కల్పించాలని బందలో 2013 సంవత్సరంలో పనులు చేశారని నేటికీ పనులు చేయలేదని ఇప్పటికైనా ఉపాధి హామీ పనులు చేపట్టాలని కోరారు. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు ఉపాధి హామీ పనులను చేసుకోవడానికి అనుమతులు ఇవ్వడంతో గ్రామంలో ఉన్న ఉపాధి కూలీలు వారం రోజులు పనులు చేశారు. పనులు విషయాన్ని తెలుసుకున్న అక్రమ దారుడు చెరువు చుట్టూ ఉన్న పొలాలు జరాయితీ అని నా జరాయితీ భూమిపై వెళ్లడానికి వీలు లేదని, అంతేకాకుండా ఆ చెరువు నాది అని ఆ పనులను ఆపడంతో స్థానిక ఉపాధి హామీ కూలీలు, పలువురు రైతులు చెరువుకు వెళ్లడానికి దారి చూపించాలని, అదేవిధంగా ఆక్రమణ చేసి ఆ ప్రాంతంలో కొబ్బరి మొక్కలు, బోరు వేసి ఉపాధి హామీ పనులు చేయనివ్వకుండా అడ్డుకోవడమే కాకుండా నీటి బోరును చరవాణి సహాయంతో సెన్సార్ ద్వారా చెరువులో నీటిని వదిలి పనులు చేయనివ్వ కుంట అడ్డుకుంటున్నారని

సంబంధిత అధికారులతో పాటు, స్థానిక రెవెన్యూ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. ఇదే విషయంపై గత నెలలో పిజిఆర్ఎస్ లో ఆన్లైన్ ద్వారా ఫిర్యాదు చేయడంతో పాటు ఈనెల లో మరొకసారి పిజిఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని నేటికీ సమస్య మాత్రం పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం జిన్నాం గ్రామంలో ఆక్రమణకు గురైన నేరేడు బంద వద్ద బాధిత రైతులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తమ ఆవేదనను తెలియజేశారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.... గత 90 సంవత్సరాలుగా నేరేడు బంద ఆధారంగా తమ భూములను సాగు చేసుకుంటున్నామని వారు తెలిపారు. మా ఊరిలో బోరు బావులు లేకపోవడం వల్ల వర్షాధారంగా నేరేడు బంద లో చేరిన వర్షపు నీటిని సాగునీరుగా ఉపయోగించుకుని మేము వ్యవసాయం చేస్తున్నామని అలాంటిది నేడు ఆక్రమణ చేసిన ఓ వ్యక్తి స్థానిక నాయకులు కొంతమంది అండదండలతో తమను బెదిరిస్తూ తన్ను తాను, మీపై కేసులు పెడతానని బెదిరించి గ్రామానికి చెందిన నేరేడు బంధ వైపు రానివ్వకుండా దారి ఇవ్వకపోగా బంద కింద ఉన్న మా పొలాలకు ఆ బంధ నుండి నీరును కూడా ఇవ్వనని చెబుతున్నట్లు వాపోయారు. దీనివలన సాగునీరు లేక తమ పంటలను చంపుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంధ చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి దర్జాగా బంధ ఆక్రమణ చేసిన నేటి వరకు ఎటువంటి చర్యలు లేవని ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.అంతేకాకుండా గత వారం రోజుల కిందట ఉపాధి హామీ పనులను నిలిపివేసి తమకు ఉపాధి లేకుండా చేస్తున్నారని కార్మికుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ కూలి పనులకు వచ్చిన ఏడుగురు వేతన దారులపై తన పొలంలో ఉన్న మోటర్, పైప్ లైన్లో, డ్రిప్ ఇరిగేషన్ వంటి పరికరాలపై దాడి చేసి పాడు చేశారని తన ఆస్తికి రక్షణ కల్పించాలని తప్పుడు ఫిర్యాదు చేసినట్లు ఆరోపించారు. ఇదే విషయంపై పలుమార్లు స్థానిక రెవెన్యూ సిబ్బందికి, తాసిల్దార్ వారికి ఫిర్యాదులు చేసినప్పటికీ నేటికీ తమకు న్యాయం చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆక్రమించిన నేరేడు బంధ గర్భాన్ని తిరిగి స్వాధీనం చేసుకుని పంచాయతీ కి అప్పజెప్పి బంధ కింద రైతులకు సాగునీరు అందే విధంగా చేయడంతో పాటు వారి పొలాలకు వెళ్లే రహదారిని చూపించాలని, అదేవిధంగా ఉపాధి పనులు ఆగిన చోటే పని కల్పించాలని పలు అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

దళిత ద్రోహి జగన్ రెడ్డి

రావాడ ఎస్సీ కాలనీలో వీధి సుబ్రహ్మణ్యం సంస్మరణ కార్యక్రమంలో ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు

నెల్లిమర్ల,మే 20: మనసులో మాట
వీధి సుబ్రహ్మణ్యం సంస్మరణ కార్యక్రమం భోగాపురం మండలం రావాడ గ్రామం ఎస్సీ కాలనీలో బుధవారం నిర్వహించగా,ఈ కార్యక్రమానికి ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు హాజరయ్యారు.

ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ " దళిత ద్రోహి జగన్ రెడ్డి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా జగన్ రెడ్డి రౌడీ మూకలు దళితులపై రెచ్చిపోయి దాడులకు పాల్పడుతున్నాయి. నా ఎస్సీలు, నా ఎస్టీలు, అంటూ నమ్మించి దళితుల గొంతుకోస్తున్న జగన్ రెడ్డి అన్నారు . జగన్ రెడ్డి ఐదేళ్లపాలనలో 200 మందికి పైగా దళితులను దారుణంగా హతమార్చారు.జగన్ ప్రభుత్వ హయాంలో దళితులను ఎంతగా ఊచకోత కోశారో దళిత డాక్టర్ సుధాకర్, డ్రైవర్ సుబ్రహ్మణ్యం,డాక్టర్ అచ్చెన్న ఘటనలే చెబుతాయి అని ఆయన అన్నారు..జగన్ పాలనలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు విపరీతంగా పెరిగాయని స్వయంగా రాజ్యసభలో కేంద్రం లెక్కలతో సహా వివరించింది అని తెలియజేశారు .టీడీపీ ఐదేళ్ల పాలనలో 8,211 మాత్రమే దాడులు జరిగితే, వైసీపీ ఐదేళ్ల పాలనలో 56,981 జరిగాయి అంటూ బంగార్రాజు ఎద్దేవా చేశారు. .2014-19తో పోల్చితే, వైసీపీ హయాంలో దళితులపై 10 రెట్లు దాడులు పెరిగాయి.జగన్ రెడ్డి తన హయాంలో దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన నిందితుడు అనంతబాబుపై కఠిన చర్యలు ఎందుకు తీసుకోలేదు? పైగా నేరస్తుడిగా అభియోగాలు మోపుతున్న నిందితుడ్ని జగన్ రెడ్డి వెంటేసుకుని తిరుగుతున్నాడు. అంతేకాకుండా తాడిపత్రిలో దళిత సిఐని కులం పేరుతో దూషించి అద్దె ఇంట్లో బలవన్మరణానికి పాల్పడేలా చేశారు.కోడికత్తి డ్రామాతో దళిత బిడ్డ జనుపల్లి శ్రీనివాస్ ని ఐదేళ్లుగా జైలులో మగ్గబెట్టి తల్లిదండ్రులను కష్టాలు పాలు చేశారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ, ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పోతల రాజప్పన్న , పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి నీలాపు అప్పలరామి రెడ్డి, నెల్లిమర్ల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ హరిబాబు,టిడిపి నాయకులు అవునాపు శ్రీనివాసరావు , అవునాపు నారాయణరావు , పట్నాన అప్పలనాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.